

అంగరంగ వైభవంగా సింహాద్రాప్పన్న వారి నిత్య కల్యాణం

- వార్త 2లో..



నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
బుధవారం 05-3-2025 పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

## రాంకో సిమెంట్స్..

# అరాచకం

**రెవెన్యూ ఆదేశాలు బేఖాతరు.**

**చెరువుల ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు.**





**విశాఖ వేదికగా 2 ఐపిఎల్ మ్యాచ్‌లు** 2 లో

## నకిలీ పత్రాలతో

# భూమాయ..!

- రద్దయిన డిఫామ్ భూముల కాజేసేందుకు కుట్ర....
- రెవెన్యూ అధికారులు, రాజకీయనేతల అండదండలతోనే అక్రమాలు..!
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికార గణం

**(సూర్య ప్రతినిధి- విశాఖపట్నం)**

విలువైన మధురవాడ ప్రాంతంలో ప్రభుత్వ భూములు కబ్జా కొనసాగుతోంది. భూమాఫియా రాజకీయ నేతల అండదండలతో రెవెన్యూ అధికారులను గుప్పెట్లో పెట్టుకుని యదేచ్ఛగా భూ అక్రమాలకు పాల్పడుతున్నారు. మారికవలస ఓజోన్ వ్యాలీ సమీప స్థలంలో జేసీబీతో సదులు చేసి తప్పుడు పత్రాలతో కోట్లాది రూపాయల భూములను కాజేసేందుకు ఓ ముఠా తీవ్రంగా ప్రయత్నిస్తుంది. రద్దయిన డీఫారం పట్టా భూముల్లో తప్పుడు పత్రాలతో న్యాయస్థానాన్ని మభ్యపెట్టి రూ.కోట్లు విలువ చేసే స్థలాలను సొంతం చేసుకునేందుకు కొంతమంది ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. బహిరంగంగా ఇదంతా జరుగుతున్న రెవెన్యూ అధికారులు తమకేమీ పట్ట నట్లు వ్యవహరించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రెవెన్యూ అధికారుల అండదండలతోనే భూ కబ్జాలు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది అధికారులు ఆక్రమణలకు

మిగిలింది 2లో..








## సర్వే కార్యక్రమాన్ని

# వేగవంతం చేయాలి

**గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులను అదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్.**

**విశాఖపట్నం, మార్చి 4, మేజర్ న్యూస్ :**

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువుగా అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గ్రామ మరియు వార్డు సచివాలయాల కీలక కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టాల్సిన పలు సర్వేల పురోగతిపై సమీక్షించారు. పీ 4 సర్వే, మిస్సింగ్

..మిగతా 2లో

## చేతివాటంతోనే... రిజిస్ట్రేషన్లు

# రద్దా..!

**అధికంగా ఇక్కడే ఎందుకో?**

**రిజిస్ట్రేషన్ రద్దుకు వాటాలెంతో!**






**గాజువాక, మార్చి 4, మేజర్ న్యూస్**

పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భారీగా డాక్యుమెంట్లు క్యాన్సిలేషన్లు( రిజిస్ట్రేషన్స్ రద్దు) అధికంగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తికే రిజిస్టర్ గా బాధ్యతలు అప్పగించడంతో దొరికిందే అవకాశం అన్నట్టుగా డాక్యుమెంట్ కో రేటు అని మధ్యవర్తులతో ఒప్పందం

..మిగతా 2లో



## మాదక ద్రవ్యాల నిర్మూలనకు అన్ని కళాశాలల్లో

# ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేయాలి

**విజయనగరం జిల్లా కలెక్టరు డా. బి.ఆర్.అంబేద్కర్**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్న జిల్లా ఎస్పీ**

**టోల్ ఫ్రీ నంబరు 1972 పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టరు**

**విజయనగరం క్రైమ్, మార్చి 4, మేజర్ న్యూస్:**

విజయనగరం జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబేద్కర్ మార్చి 4న పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జిల్లా కలెక్టరు డా.బిఆర్ అంబేద్కర్

..మిగతా 2లో



## మహిళా దినోత్సవాన్ని

# ఘనంగా నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

**పార్వతీపురం, మార్చి 4, మేజర్ న్యూస్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఈ నెల 8వ తేదీన ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఆయన ఛాంబరులో మహిళా దినోత్సవ వేడుకలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆనాటికి ఎన్నికల కోడ్ ముగిసే అవకాశం

..మిగతా 2లో



# రక్తదానం ప్రాణదానంతో సమానం

**పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ సుందర్**

**పార్వతీపురం, మార్చి 4, మేజర్ న్యూస్ :**

రక్తదానం ప్రాణదానం తో సమానమైనదని జిల్లాకలెక్టర్ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. మంగళవారం లైన్ మేన్ దివాస్ పురస్కరించుని ఎ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో కార్యాలయ వద్ద నిర్వహించిన 'నేను సైతం ' రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

..మిగతా 2లో

## 17 నుంచి

# 'టెన్త్' పరీక్షలు

**134 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్న 29,997 మంది విద్యార్థులు**

**వివరాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేసిన డీఈవో ఎన్. ప్రేమ్ కుమార్**

**విశాఖపట్నం, మార్చి 4, మేజర్ న్యూస్**

మార్చి 17 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగున్నాయని, వాటి నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ తెలిపారు. జిల్లాలోని అర్బన్ ప్రాంతంలో 98, గ్రామీణ ప్రాంతంలో 56 వెరసి మొత్తం 134 కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనలో వివరాలను వెల్లడించారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ ఒకటి వరకు 134 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 28,523, ఓపెన్ విద్యార్థులు 1,404 కలిపి మొత్తం 29,997 మంది హాజరవుతున్నారని పేర్కొన్నారు. వారిలో బాలలు 15,094 మంది కాగా, బాలికలు 13,429 మంది ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థులకు రోజూ ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు, ఓపెన్ విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కాంపోజిట్, ఒకేషనల్ కోర్సులకు 9.30 నుంచి 11.30 గంటల వరకు సమయం ఉంటుందని చెప్పారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు పూర్తి సమన్వయం వహించి పరీక్షలను విజయవంతంగా నిర్వహించటంలో పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా డీఈవో విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా సింహాద్రప్పన్న వారి నిత్య కల్యాణం



**విశాఖపట్నం, మార్చి 4, మేజర్ న్యూస్**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణ ధారణ,నూతన యజ్ఞోపవీత సమర్పణ,జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరి పించారు. మంత్రపుష్పం,మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరము స్వామి వారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# చేతివాటంతోనే... రిజిస్ట్రేషన్లు రద్దా..!

(మొదటి పేజీ నుంచి)

కుదుర్చుకొని ప్రభుత్వ స్థలాలకు రిజిస్ట్రేషన్లు , డాక్యుమెంట్లు క్యాన్సిలేషన్లు చేస్తున్నట్టు ప్రజలు గుసగుసలాడుతున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు అంతంత మాత్రమే ఉండడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుందని మధ్యవర్తులు చెప్పేదే వేదంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని కార్యాలయం కు వచ్చిన వారు చెప్పుతున్నారు. అనధికార వ్యక్తులు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లోపలకు ప్రవేశించి అక్కడ పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సహాయంతో అధికారులను మభ్యపెట్టి తమ పనులను చేయించుకుంటున్నారని పలువురు వాపోతున్నారు. నెలలు గడుస్తున్న సబ్ రిజిస్టర్ కుర్చీ ఖాళీగా ఉన్నప్పటికీ ఇంచార్జ్ సబ్ రిజిస్టరే కార్యాలయం అంతటని మధ్యవర్తుల సహాయంతో నడిపిస్తున్నారని రిజిస్ట్రేషన్ కు వస్తున్న ప్రజలు గట్టిగానే చెప్పుకుంటున్నారు. గత ఆరు నెలలుగా మధ్యవర్తుల సహాయంతో తప్పుడు ధృవపత్రాలతో రిజిస్ట్రేషన్లు, డాక్యుమెంట్లు క్యాన్సిలేషన్లు పెదగంట్యాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని ఎక్కువగా జరుగుతున్నాయని సమాచారం. ఈ కార్యాలయం పై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయకపోవడంతోనే కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికీ మధ్యవర్తులు ఏమి చెప్తే అదే జరుగుతున్నట్లు తెలుస్తుంది.సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికార,ప్రైవేటు వ్యక్తులు ప్రవేశించరాదని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ ఈ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనే ప్రైవేటు వ్యక్తులు తిష్ట వేసుకొని తమ పనులను ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ చేత చేయించుకుంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ ఆదాయాన్ని పెంచుకుంటూ తమ జేబులు నింపుకుంటున్నారు. ఇప్పటికైనా పెదగంట్యాడ సబ్ రిజిస్టర్ కార్యాలయం పై విజిలెన్స్,ఏసీబీ అధికారులు, జిల్లా రిజిస్టర్ దృష్టి సారించి విస్తృత తనిఖీలు చేపడితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు అంటున్నారు.

# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

(మొదటి పేజీ నుంచి)



ఉన్నందున మహిళా దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహిళలను గుర్తించి, వారి విజయగాధలతో ఇతర మహిళల్లో స్ఫూర్తిని నింపాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, గిరిజన సంస్కృతి - సంప్రదాయాలను కాపాడే మహిళలు, ఇతరులకు రోల్ మోడల్ గా నిలిచిన మహిళలను సన్మానించాలని కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి సహాయం పొంది ఆర్థికంగా ఎదిగిన మహిళలు, మహిళా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాలని, బ్యాంకు లింకేజిలను ఈ వేడుకల్లో ప్రమోట్ చేయాలని సూచించారు. మహిళలకు మెగా చెక్కుల పంపిణీ వంటివి చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సురాన అంకిత్ మహావీర్, డీఆర్ఓ కె.హేమలత, జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారిత అధికారి డా. టి.కనకదుర్గ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, ఐపీఓ వీ.కె.వర్ధన్, ఎల్డీఎం ఎన్.విజయ్ స్వరూప్, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



(మొదటి పేజీ నుంచి)

దాతలు రక్త దానం చేయడం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చున్నారు. రక్త దానంకి మించిన దానం లేదని పేర్కొన్నారు. ప్రతీ ఆరు మాసాలకు రక్తదానం చేయవచ్చని అపోహలు వీడి రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రోగులకు ప్రమాదకర సమయంలో రక్తం కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. రక్త నిల్వలు అందుబాటులో ఉంచేందుకు జిల్లాలో నాలుగు బ్లడ్ బ్యాంక్ లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందించేందుకు జిల్లాలో రక్త నిల్వలు పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు మరిన్ని రక్త దాన శిబిరాలు నిర్వహించాలని, యువత రక్తదానం చేసేందుకు ముందుకువచ్చి సేవాభావం పెంపొందించుకోవాలని కోరారు. రక్త దాన శిబిరంలో దాతల నుంచి 89 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు. అనంతరం రక్త దానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. అంతకు ముందు విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ స్వయంగా మొక్కలను నాటారు. మొక్కల సంరక్షణకు అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఈ పి డి సి ఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె.చలపతి రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ కె. గోపాల్ రావు నాయుడు, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా,వాగ్దేవి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా,రాజ్ ప్రేమ్, డి ఎల్ వో డా,వినోద్, డిప్యూటీ ఈ ఈ సీహెచ్.వెంకట రమణ, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# రాంకో సిమెంట్స్.. అరాచకం

**రెవెన్యూ ఆదేశాలు బేఖాతరు.**

**చెరువుల ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు.**

**కశింకోట(అనకాపల్లి), మార్చి 4, మేజర్ న్యూస్:**

మండలంలోని గొబ్బూరు గ్రామంలో రాంకో సిమెంట్స్ అరాచకాలు శృతిమించుతున్నాయి. గ్రామంలోని గైరమ్మ చెరువు, కిత్తయ్య చెరువులను ఆక్రమించుకుని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం రోడ్డు, బ్రిడ్జిల నిర్మాణం చేపడుతోందని గొబ్బూరు గ్రామానికి చెందిన బుద్ధ వెంకటరమణ అనకాపల్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. కిత్తయ్య చెరువు ఆక్రమణపై మండల తహసీల్దార్ ఆదేశాల మేరకు సర్వేయర్, వీఆర్వో వచ్చి పరిశీలించి సర్వే చేయగా, సుమారుగా 10 అడుగుల భూమిని రాంకో సిమెంట్ కంపెనీ ఆక్రమించుకొని సైడ్ రోడ్డును నిర్మించినట్లు గుర్తించి, వీఆర్వో పనులను నిలుపుదల చేశారన్నారు. అయితే రెవెన్యూ యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేస్తూ రోడ్డు పనులకు యత్నిస్తున్నారని, ఆయకట్టు భూములకు సాగునీరు రాకుండా చేస్తున్నారని అనకాపల్లి జిల్లా కలెక్టర్కు స్పందనలో ఫిర్యాదు చేశామన్నారు. అలాగే కిత్తయ్య చెరువులో బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నారని, దీనిపై కూడా సర్వే చేయగా సుమారుగా 40 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు వీఆర్వో, సర్వేయరు గుర్తించారన్నారు. ఫిర్యాదులపై రెవెన్యూయంత్రాంగం స్పందించి సర్వేలు చేసి, తగు చర్యలకు ఆదేశించినా, రాంకో యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో ఆరోపించారు. ఈ రెండు చెరువుల్లో రాంకో సిమెంట్స్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు అన్ని కళాశాలల్లో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ నుంచి)

ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మార్చి 4న నార్కోటిక్ కో-ఆర్డినేషను కమిటీ (%చీజఉ=ఐ%) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్, జిల్లా ఎస్పీ నకుల్ జిందల్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ - జిల్లాను గంజాయిరహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వలన కలిగే ఆసర్థాలను ప్రజలకు వివరించి, వాటి దుష్ప్రభావాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరు 1972 పట్ల అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాలోగల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కళాశాలలు, ఇంజనీరింగు, మెడికల్ కాలేజ్లు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థులకు 'సంకల్పం' కార్యక్రమంతో డ్రగ్స్ వినియోగం, వాటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రచారం చేయాలన్నారు. ప్రతీ రోజూ ప్రార్ధన నిర్వహించే సమయంలో ఉపాధ్యాయులు 10 నిమషాల పాటు డ్రగ్స్ గురించి చర్చను నిర్వహించాలన్నారు. అంతేకాకుండా, డ్రగ్స్ గురించిన సమాచారంను అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన డ్రాప్ బాక్సులను విద్యాసంస్థలో ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వ ఆదేశాలతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈగల్ బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలను యువతకు, విద్యార్థులకు వివరించేందుకు ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి, పంపిణీ చేయాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. డీ-అడిక్షను సెంటరు పూర్తి స్థాయిలో పని చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించి, నివేదించాలని, వెంటనే అవసరమైన మౌళిక వసతులను, నియామకాలను చేపడతామన్నారు. మందుల షాపుల్లో విక్రయిస్తున్న డ్రగ్సు నియంత్రించేందుకు పోలీసు, డ్రగ్స్ డిపార్టు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు లేదన్నారు. సరిహద్దు జిల్లాలైన ఎఎస్ఆర్, ఒడిస్సా, చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి గంజాయి రవాణ జరుగుతుందని, అక్రమ రవాణను కట్టడి చేసేందుకు జిల్లాలో నిరంతరం పని చేసేందుకు ఐదు పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేసామన్నారు. వీటితోపాటు ఆకస్మికంగా డైనమిక్ వాహన తనిఖీలను 10 ప్రాంతాల్లో ప్రతీ రోజూ నిర్వహిస్తున్నామన్నారు. గత సం. కంటే గంజాయి అక్రమ రవాణను నియంత్రిస్తూ, 139శాతం అధికంగా ఎన్ఫోర్సుమెంటు కేసులను పెట్టామన్నారు. గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్న 32మంది అంతరాష్ట్ర నిందితులను, 19మంది అంతర జిల్లా నిందితులను అరెస్టు చేసామన్నారు. గంజాయి వ్యాపారంతో ఆస్తులను కూడబెట్టిన నిందితుడికి చెందిన రూ.1.96 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసామన్నారు. సంకల్పం పేరుతో విద్యార్థులు, యువతను చైతన్యపర్చేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సంకల్ప రధంతో వీడియోలను ప్రదర్శించి, మాదక ద్రవాలకు దూరం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో 1,18,000మంది విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. 1942చోట్ల జిల్లాలో సంకల్పం కార్యక్రమాలను నిర్వహించామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతకు స్వస్థత చేకూర్చేందుకు డీ-అడిక్షన్ సెంటర్స్ పూర్తి స్థాయిలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలని, ఇతర శాఖలు కూడా సమన్వయంతో పని చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా పోలీసుశాఖ చేపట్టిన కార్యక్రమాలు, ప్రగతిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పవర్ పాయింట్ ప్రెజెంటేషను ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఆర్డీఓ శ్రీనివాసరావు, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి, ఆర్డీఓలు, వైద్య, ఆర్టీఎ, ఆర్టీసి, మెరైన్, జిఆర్పి, ఫారెస్టు, అగ్రికల్చర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు,

# నకిలీ పత్రాలతో 'భూమాయ'..!

(మొదటి పేజీ నుంచి)

సహాయం అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మారికవలస ఓజోన్ వ్యాలీ సమీపంలో జేఎన్ ఎన్ యూఆర్ఎం సేవానగర్ ను అనుకుని ఉన్న సర్వే సంఖ్య 156/6లో 4 ఎకరాల 76 సెంట్లు డీ ఫారం స్థలాన్ని గతంలో రద్దు చేసింది. అందులో 2.26 ఎకరాల స్థలాన్ని ఏపీ టిడ్కో గృహాల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించింది. కానీ గృహాల నిర్మాణం చేపట్టలేదు. ఆ రద్దు చేసిన డీ ఫారం స్థలాన్ని కాజేసేందుకు కొంతమంది వ్యక్తులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానంలో ఉంటూనే ఆ స్థలాన్ని స్థిరాస్తి వ్యాపారం కోసం చదును పనులు నిర్వహించారు. అంతేగాక కొంత స్థలాన్ని అద్దె రూపంలో రూ.లక్షలు వసూలు చేసి అనధికారికంగా గొర్రెలు, మేకల సంత నిర్వహించుకు నేందుకు అడ్డగోలుగా వ్యాపారులకు ఆ స్థలాన్ని ఇచ్చేశారు. స్థానికులు అక్కడ సంత నిర్వహించవద్దంటూ ఆందోన, నిరసనలు సైతం నిర్వహించారు. అయినా యథా విధిగా సంత జరగడంతో పాటు ఆ స్థలంలో జేసీబీతో చదును పనులు చేశారు. పెద్దతొట్టె ఏర్పాటు చేసి మంచి నీరు సైతం సమకూర్చారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది ఆ స్థలంలోని చెట్టుకు తహసీల్దార్ సంతకంతో కూడిన నోటీసు అంటించారు. కోర్టు వివా దంలో ఉన్నందున ఇక్కడ ఎటువంటి పనులు, సంత నిర్వహించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవంటూ నోటీసు పెట్టి వెనుదిరిగారు. అయినా సంత ఎప్పటిలానే సాగింది. వెంకట్ నగర్ సమీపంలో కొమ్మాది సర్వేసంఖ్య 157/1లో 3.85 ఎకరాల డి ఫారం పట్టా భూమి గతంలో రద్దు చేసి వీఎంఆర్డీఏకు అప్పగిం చారు. కొంత స్థలాన్ని జేఎన్ఎన్ఎు ఆర్ఎం గృహాలకు కేటాయించారు. కానీ నిర్మాణాలు చేపట్టలేదు. కోట్లకు పైగా విలువ చేసే ఆ స్థలంలో కొంత కాజేసేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అది న్యాయస్థానంలో ఉంటూనే చదును చేసి కోళ్ల ఫారం ఏర్పాటు చేస్తు న్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సచివాలయ సిబ్బంది ఆ నిర్మాణాలను అడ్డుకున్నారు. తగిన ధ్రువపత్రాలతో తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని, అధికారుల అనుమతితో నిర్మాణాలు జరపాలని సూచించారు. కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో కోళ్ల ఫారం నిర్మాణాలు చకాచకా సాగిస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రద్దు చేసిన డి ఫారం భూముల స్థితిగతులను పరిశీలించి రూ.కోట్లు విలువ చేసే భూములను సంరక్షించి వాటిని ప్రజా అవసరా లకు ఉపయోగించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మించాలని లేదా పేదలకు ఇల్లు నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

(మొదటి పేజీ నుంచి)

హౌస్ హెూల్డ్ డేటా, ఎంఎస్ఎంఈ సర్వే, వర్క్ ఫ్రం హెూమ్, హౌస్ ఇమేజ్, జియో కోఆర్డినేట్లు , తోలు కళాకారుల సర్వే లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆధార్ లేని పిల్లలని గుర్తించాలన్నారు. పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు . ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో సర్వే ధృవీకరించాలని సూచించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి సర్వే పురోగతిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలు సమర్థంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వేగంగా అందించవచ్చునని అని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ ఉషారాణి, జోనల్ కమిషనర్లు హాజరయ్యారు. ఎంపీడీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# పైడిమాంబ జాతర గోడ పత్రిక ఆవిష్కరణ.

**పరవాడ, మార్చి 4 ,మేజర్ న్యూస్:**



మండల కేంద్రం పరవాడలో ఈ నెల 9,10,11 తేదీల్లో జరగబోవు గ్రామ దేవత పైడిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవానికి సంబంధించి ముద్రించిన గోడ పత్రికను మంగళవారం స్థానిక పైడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద స్థానిక నాయకులు ఆవిష్కరించారు.గోడ పత్రిక ఆవిష్కరణలో స్థానిక సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు,రాష్ట్ర సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు,తెదేపా సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు,ఉప సర్పంచ్ బండారు రామారావు,పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు,ఆర్ ఇసియస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు,తెదేపా జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు,ఊరచెరువు ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షులు సిరిపురపు అయ్యబాబు,భాజపా నాయకులు కూండ్రపు సోమునాయుడు,వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు,పైల సత్యవేణి అప్పలనాయుడు,చుక్క వెంకటలక్ష్మి రాంబాబు,పాల సంఘం మాజీ అధ్యక్షులు కూండ్రపు చినబాబు,చీపురుపల్లి సన్యాసిరావు,పైల పోతినాయుడు,బండారు రాజు,చుక్క గోపి,రెడ్డి వెంకునాయుడు,బొద్దపు అయ్యబాబు,పైల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా 2 ఐపిఎల్ మ్యాచ్‌లు

## 40 కోట్లతో ఏసీఏ - విడిసీఏ స్టేడియం ఆధునీకరణ

## : ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివ నాథ్






**విశాఖపట్నం, మార్చి 4, మేజర్ న్యూస్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025, 18వ సీజన్ లో భాగంగా మార్చి 24, 30 తేదీల్లో విశాఖపట్నం వేదికగా రెండు మ్యాచ్ లు నిర్వహిస్తున్నామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (నాని)తెలిపారు. మంగళవారం సాయంత్రం మధురవాడలోని డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఏసీఏ-వీడిసిఏ క్రీడమైదానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐపిఎల్ 18 వ సీజన్ లో ఢిల్లీ క్రికెట్ జట్టు విశాఖపట్నం మైదానాన్ని హెూమ్ గ్రౌండ్ గా ఎన్నుకుందని ఈ క్రమంలో ఈనెల 24వ తేదీన ఢిల్లీ - లక్నో సూపర్ జైంట్స్, 30వ తేదీన ఢిల్లీ - సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు విశాఖలో తలపడతాయని అన్నారు. ఢిల్లీ క్రికెట్ టీం అభ్యర్థన మేరకు సుమారు 40 కోట్ల రూపాయలతో స్టేడియంను పూర్తిగా ఆధునికరిస్తున్నామని తెలిపారు. ఆధునికరణ పనుల్లో భాగంగా స్టేడియంలో లోని ఫ్లేడ్ లైట్స్ ను 9 కోట్ల వ్యయంతో పూర్తి 4కె ఎల్ఈడి లైట్లు తో అమర్చడం జరిగిందని తెలిపారు



క్రీడాభిమానులకు సౌకర్యం ఉండేందుకు ఒకేసారి 64 మందిని తీసుకెళ్లగలిగే నాలుగు లిఫ్ట్ లను నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని అదే విధంగా స్టేడియంలో ఉన్న టాయిలెట్ ల సంఖ్యను 60 నుండి 300కు పెంచడం జరిగిందని ఢిల్లీ యాజమాన్యం అభ్యర్థన మేరకు 34 విఐపి బాక్సులు రెండు టీం బాక్సులు నూతనంగా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ప్రస్తుతం స్టేడియం కెపాసిటీ 28 000 , గా ఉందని ఆయన అన్నారు. వచ్చే రెండేళ్లలో విశాఖకు మరిన్ని మ్యాచ్ కేటాయిస్తామని బీసీసీఐ తమకు హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ మ్యాచ్ లకు టికెట్లను ఆన్లైన్, ఆఫ్లైన్ విధానంలో త్వరలోనే



అమ్మకాలు ప్రారంభిస్తామని ఆయన అన్నారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెస్ట్ హెూదా కలిగిన ఏకైక స్టేడియం ఏసిఏ ు విడిసిఏ స్టేడియం అని , భారత క్రికెట్ జట్టుకు విశాఖలో మంచి రికార్డు ఉందని ఆయన అన్నారు. మరొక ప్రశ్నకు సమాధానంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యకలాపాలు విశాఖపట్నం నుండి కొనసాగుతున్నాయని భవిష్యత్తులోనూ ఇక్కడి నుండే కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. క్రికెట్ ను అభివృద్ధి చేసే క్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ స్టేడియంలు నిర్మిస్తామని విశాఖలో మరో స్టేడియం తోపాటు , అమరావతి, తిరుపతిలో అంతర్జాతీయ స్థాయి స్టేడియంలో నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నగర్ పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి మాట్లాడుతూ విశాఖ నగరంలో ఢిల్లీ క్రికెట్ టీం ఈ సీజన్లో మొట్టమొదటి మ్యాచ్ ఆడుతుందని అన్నారు. విశాఖలో జరిగే రెండు మ్యాచ్లకు పూర్తిస్థాయి భద్రత కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని క్రీడాభిమానులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భద్రత వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు. అదేవిధంగా నకిలీ టికెట్లు, బ్లాక్ టికెట్లు అమ్మే వారిపై కఠిన చర్యలు చేపడతామని ఈ క్రీడలు పూర్తి ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు తాము కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశం లో ఏసీఏ కార్యదర్శి సానా సతీష్, డిసీపి-1 అజితా వేజెండ్ల తదితరులు పాల్గొన్నారు.

## టాటా మ్యాజిక్, ఆటో, పాసింజర్ వాహనాల పై గ్రీన్, రోడ్, లేబర్ టాక్స్ లతో డ్రైవర్ల రక్తంతో పిల్చేస్తారా.

### -ఎఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం



విజయనగరం టౌన్ , మార్చి4 , మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం టాటా మ్యాజిక్, ఆటో, పాసింజర్ వాహనాల పై గ్రీన్, రోడ్, లేబర్ టాక్స్ లు వేస్తూ టాక్సు థర్డ్ పార్టీ ఇన్స్యూరెన్స్ భారీగా పెంచి డ్రైవర్ల రక్తాన్ని పిల్చేస్తూ రక్తమాంసాలతో కూటమి పాలకుల దాహం తీర్చుకుంటారా అని ఎఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఎ.పి ఆటో, టాటా మేజిక్ అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో 2025 ఫిబ్రవరి 24 నుండి జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు ఎన్నికలలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 మార్చి 4న రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులు నిరసనలు చేసి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా విజయనగరం మయూర జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. అనంతరం బుగత అశోక్ మీడియాలో ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో గానీ నేడు అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కనీసం మోటార్ వెహికల్ డ్రైవర్ల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంలోనే ఆటో అండ్ మోటార్ కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తేట తెల్లమవుతందని మండిపడ్డారు. ఇప్పటికే తీవ్రమైన ఆర్థిక భారాలతో రాబడి లేక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క టాక్స్ ల పేరుతోనూ, టోల్ గేట్ల వసూళ్ళ దందాలతోనూ డ్రైవర్ల రక్తాన్ని పీల్చుకుని ప్రభుత్వాలు దాహం తీర్చుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోపక్క పుండు మీద కారం చల్లినట్టు ర్యాపిడో, ఒలా యాప్ లను తెచ్చి డ్రైవర్ల పొట్టలు కొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. జొన్నాడ టోల్ గేట్ వ్యతిరేక పోరాటంలో నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కూడా భాగస్వామ్యం అయ్యి ఆ టోల్ గేట్ ను రద్దు చేసి అవుటర్ రింగ్ రోడ్డులో మార్పు చేస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు అమలు జరపలేదని ప్రశ్నించారు. ఇది చాలదు అన్నట్టు మానాపురం దగ్గరలో కూడా టోల్ గేట్ ఏర్పాటు చేయడానికి సిద్ధం అవ్వడం అంటే దారి దోపిడీదారులుగా ప్రభుత్వాల ఆలోచనలు ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న డ్రైవర్ కార్మిక వ్యతిరేక విధానాల వలన అధిక వడ్డీలకు అప్పులు చేసి ఫైనాన్స్ వాళ్ళ దగ్గర లక్షలాది మంది ఆటో, టాటా మేజిక్ వాహనాలు కొనుక్కుని నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్లు అందరూ రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలి, వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఆర్ ఎస్ 124( %వ%) నోటిఫికేషన్ 8 94 నోటిఫికేషన్ డ్రైవర్లకు ఉపాధి లేకుండా చేసే 2023 నూతన మోటారు యాక్ట్ చట్టం 106(1)(2) ను రద్దు చేయాలని, టాటా మ్యాజిక్ వ్యానులు కార్లు జీపులపై భారీగా పెంచిన రోడ్ టాక్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, గ్రీన్ టాక్స్, లేబర్ టాక్స్, టోల్గేట్ ఫీజులను 30 శాతానికి తగ్గించి డ్రైవర్ల పిల్లలకు విద్యా కానుక వెంటనే ఇవ్వాలి. ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేశారు. అవసరం లేని చోట టోల్ గేట్లను ఎత్తివేయాలని, టోల్ గేట్ రుసుము తగ్గించాలని డిమాండ్. మోటార్ కార్మికుల పై ఆర్థిక భారాలు వేసే పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, విద్యుత్తు, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి డ్రైవర్ల కుటుంబాలకి బ్రతుకు రక్షణ కల్పించాలన్నారు. అచ్యుతాపురం ఎఫ్.సి ను ప్రైవేటోళ్ళకి అప్పగించాలని ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల సమస్యలు పరిష్కారం లేనిపక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజ మాట్లాడుతూ ప్రభుత్వాలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు టాటా మ్యాజిక్ వాహనాలపై భారీగా పెంచిన విజయనగరం వ్యానులు ఆటోలకి పార్కింగ్ స్టాండ్లు ఏర్పాటు చేయాలని పెంచిన డీజిల్ పెట్రోల్ విడిభాగాల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. టోల్ పంజా ఫీజులు మరియు జి ఎస్ టి పన్నులను రద్దుచేసి రవాణా రంగాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, జిల్లా కార్యదర్శి పురం అప్పారావు, యూనియన్ గౌరవాధ్యక్షుడు పి. ఈశ్వరరావు, అధ్యక్షుడు ఎమ్.చంద్ర, ఉపాధ్యక్షుడు బి.చిన్న, కార్యదర్శి బి. సంతోష్ కుమార్, కోశాధికారి పి. సుధ, సభ్యులు టీ తిరుపతిరావు మరియు మెక్సీ క్యాబ్, ఆటో, జీపు, ట్యాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ వేడుకలు జయప్రదం చేయాలి

### -:జనసైనికులకు పిలుపునిచ్చిన నేతలు



విజయనగరం టౌన్ , మార్చి4 , మేజర్ న్యూస్ :

జనసేన పార్టీ ఆవిర్భావ వేడులను జయప్రదం చేయాలని జిల్లా లోని జనసైనికులకు జనసేన పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురం లో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసేందుకు జనసైనికులంతా కదలిరావాలని పిలుపునిచ్చారు. ఎపి తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి, జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు, పడాల అరుణ లు విజయనగరం లోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ ఆవిర్భావ వేడుకలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వీరంతా మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎపి తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ, జనసైనికులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలంటే పెద్ద పండగలాగా చేస్తారని, ప్రతీ జన సైనికుడు ఈ వేడుకలను విజయవంతం చేసేలా కృషి చేస్తారని తెలిపారు. జనసేన ష్టార్టీ ఎప్పటికీ ప్రజలపక్షానే నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలకు సంబంధించి ప్లీనరీ కమిటీలో విజయనగరం నుంచి నాతో పాటు గురాన అయ్యలు, పడాల అరుణ ను కూడా కమిటీ మెంబర్స్ గా నియమిస్తూ పార్టీ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసారు. సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో తనను లాజిస్టికి కమిటీ సభ్యునిగా నియమించినందుకు పార్టీ పెద్దలకు ధన్యవాధాలు తెలిపారు. తనకు అప్పగించిన భాధ్యతను తూ.చ. తప్పకుండా నిర్వహిస్తానని, పార్టీ ఆవిర్భావ వేడుకలకు విజయనగరం నుంచి జన సైనికులును ఏ విధంగా ప్రయాణానికి ఏర్పాట్లు చేయాలనేది త్వరలోనే వారందరికీ దిశా నిర్దేశం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన సీనియర్ నాయకురాలు పడాల అరుణ మాట్లాడుతూ జన సైనికులందరికీ పెద్ద పండుగ వస్తుందని, ఆ పండుగను ప్రతీ సైనికుడు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనేక పర్యాయాలు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన పార్టీ జనసేన పార్టీ అని, అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు తమ అధినేత పవన్ కళ్యాణ్ కు పట్టం కట్టారని తెలిపారు.పార్టీ ఆవిర్భావ వేడుకలకు ఇక్కడ నుంచి వెళ్లే ప్రతీ జనసైనికుడు క్షేమంగా తిరిగి ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విజయనగరం నాయుకులు, జన సైనికులు పాల్గొన్నారు.

## గాదే గెలుపుపై పిఆర్టియు హర్షం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 4, (మేజర్ న్యూస్).

టీచర్స్ ఎమ్మెల్సీగా పిఆర్టియు నేత గాదే శ్రీనివాసులు నాయుడు గెలుపు పై గుమ్మలక్ష్మీపురం మండల పీ ఆర్టియు అధ్యక్షులు కే సూర్యనారాయణ, కార్యదర్శి ఎల్.హరగోపాల్, కార్యవర్గ సభ్యులు మోహన్ రావు, ఎం. మాధవరావు లు హర్షం వ్యక్తం చేశారు. గాదే శ్రీనివాసులు నాయుడుకు ఎమ్మెల్సీగా గెలిపించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ల్యాండ్ చెరువుల ఆక్రములపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేయాలి

### -ఎమ్మెల్యే విజయ్ చంద్ర లో అసెంబ్లీ ప్రస్తావన




పార్వతీపురం, మార్చి 4, మేజర్ న్యూస్ :

పార్వతీపురం నియోజకవర్గం లో ల్యాండ్, చెరువుఆక్రమణల నిగ్గు తేల్చేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అసెంబ్లీలో ప్రస్తావించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆ సదస్సులను ఎప్పటికీ ఇంప్లిమెంట్ చేస్తారని ఎమ్మెల్యే మంత్రిని ముందుగా అడిగారు. అనంతరం నియోజకవర్గంలో సమగ్రమైన భూములు వివరాలు లేవని రెవెన్యూ శాఖ ఆర్డీవో కలెక్టర్ వద్ద కూడా లేవని ఎమ్మెల్యే ప్రస్తావించారు సరైన రికార్డు లేనందున 2019 నుంచి గత వైకాపా పాలనలో అనేక ఆక్రమాలు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే వివరించారు పార్వతీపురం పట్టణం పరిసర ప్రాంతాల్లో 70 వరకు చెరువులు ఉండేవని అవి ప్రస్తుతం 14 అయిపోయాయని వివరించారు. చెరువులు కప్పేసి రియల్ ఎస్టేట్ లకు ఇచ్చి దందా లు నడిపారని అందుకు గత ఎమ్మెల్యే ప్రధాన కారకులని ఎమ్మెల్యే అన్నారు. చెరువు కప్పేయడం రియల్ ఎస్టేట్ కి ఇవ్వడం , ఏవో తప్పులు చూపించి రిజిస్ట్రేషన్ చేయడం తదితర దందాలు నడిచాయని ఈ కారణంగా పేదలే తీవ్ర అన్యాయాన్ని గురయ్యారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వస్తున్న సమస్యల్లో ఎక్కువగా పట్టాలకు సంబంధించినవేనని ఎమ్మెల్యే అన్నారు. గత ఎమ్మెల్యే స్వయంగా ఎమ్మార్వో సంతకాలు పెట్టేసిన ఉదాంతం కూడా ఉందని ఇటువంటి తీరు రాష్ట్రంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అక్రమాలు నిగ్గు తేల్చేందుకు పేదలకు న్యాయం జరిగేలా చేసేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని స్పీకర్ ని ఎమ్మెల్యే కోరారు.

## ఈ నగరానికి ఏమైంది

### -యదేచ్ఛగా జీవాల సంచారం! -పట్టించుకోని కార్పొరేషన్!

విజయనగరం బ్యూరో , మార్చి4 , మేజర్ న్యూస్ :





ఓ వైపు పందులు.... మరోవైపు పశువులు.... ఈ నగరానికి ఏమైంది!? విజయనగరంలో ఏ ప్రధాన రహదారి చేసి చూసిన ఏ వీధిలోకి వెళ్లిన పందులు పశువులే దర్శనమిస్తున్నాయి. నడిరోడ్డు పైన అంతా మా ఇష్టం అన్నట్లుగా పశువుల సంచారం జరుగుతోంది. వీధుల్లో నివాస గృహాల మధ్యనే పందుల సంచారం ఇదేచ్ఛగా జరుగుతోంది. వీటి స్పీడు చూస్తుంటే బహుశా నగరపాలక సంస్థకు పన్ను చెల్లించినట్లుగానే దర్జాగా యమదొర్జాగా పందులు పశువులు తిరిగేస్తున్నాయి. పందుల పెంపకం దారులు పశువుల పెంపకం దారులు నగరం పైకి పందులను పశువులను వదిలేసి ఎంచక్కా వారి పనులు వారు చూసుకుంటున్నారు. పశువుల సంచారంతో ట్రాఫిక్ స్తంభన ఏర్పడడంతోపాటు వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పందుల సంచారంతో చిన్న పిల్లలను ఇంటి బయట వదిలేందుకు కూడా తల్లులు భయపడుతున్నారు. పరిసరాలు అపరిశుభ్రమై వ్యాధులకు ఆలవాలంగా నిలిచాయి. ఇంత యదేచ్ఛగా పందులు పశువులు నగరంలో తిరగాడుతుంటే నగరపాలక సంస్థ అధికారులు అసలు ఉన్నారా లేరా అన్న అనుమానం నగర ప్రజలకి కలగడం సహజమే కదా! లేదంటే పందుల కి పశువులకి నగరాన్ని నగరపాలక సంస్థ అధికారులు రాసిచ్చేసారా అనిపించడంలో విడ్డూరమేమి లేదు కదా! అయ్యా కమిషనర్ గారు కాస్తంత పట్టించుకోండి. అక్కడికి ఇక్కడికి వెళ్లి ఏదో హడావిడి చేయడం కాదు ఇదిగో ఈ పందుల పశువుల సంచారం గురించి కాస్తంత దృష్టి సారించండి. వెతులను తొలగించండి అని ప్రజలు వేడుకుంటున్నారు

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విజయనగరం టౌన్ , మార్చి4 , మేజర్ న్యూస్ :




విజయనగరం జిల్లా సమీపంలో ఉన్న పైడి భీమవరం అరబిందో ఫార్మా కంపెనీ 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు లో భాగంగా విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అత్యవసర మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరం కు విశేష స్పందన లభించింది. జిల్లాలో రక్తం నిల్వలు కొరత కారణంగా మరియు రానున్న వేసవి కాలం దృష్ట్యా ,తలసేమియా పిల్లలు , గర్భిణి స్త్రీల కొరకు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తామాష్ తెలిపారు . రక్తదాన శిబిరానికి సహకరించిన అరబిందో ఫార్మా కంపెనీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం ప్రాణదానం తో సమానం అని, అరబిందో ఫార్మా కంపెనీ హెచ్ఆర్ తిరుమల రావు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 216 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. సేకరించిన రక్త నిల్వలు విజయ బ్లడ్ బ్యాంక్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు శివ వర్మ, అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, పి.రఘు, రాము, ఎన్ రఘు ,విజయ్ , కళ్యాణ్, చంద్రిక, వినయ్ , విజయ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్ శిరీష

నర్సీపట్నం మార్చి 4 మేజర్ న్యూస్‌బీ



ఇంతవరకు మాకవరపాలెం ఎస్సీ కాలనీలో అభివృద్ధి జాడ లేని పరిస్థితుల్లో సర్పంచ్ గా ఎన్నికైన అల్లంపల్లి శిరీష కాలనీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంది అందులో భాగంగా మాకవరపాలెం గ్రామంలో అంబేద్కర్ కాలనీ కింద వీధి డ్రైనేజీ నిర్మాణము మరియు రోడ్డు నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ సర్పంచ్ అల్లంపల్లి శిరీష. మాకవరపాలెం ఎగువీధుల్లో వచ్చిన నీరంతా అంబేద్కర్ కాలనీ కింద వీధి ద్వారా వెళ్లి చెరువులో కరుస్తుంది. ఇప్పటివరకు డ్రైనేజీ నిర్మాణం లేక మురుగునీరు ,వరద నీరు మొత్తం కింద వీధిని మొత్తం జలమయం చేస్తుంది. ఈ సమస్యను కాలనీవాసులు గ్రామ సర్పంచ్ అల్లంపల్లి శిరీష దృష్టికి తేగా ఈ నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ వీధిలో సరైన రోడ్డు నిర్మాణము లేక ఎవరైనా చనిపోయినప్పుడు సందులు ,గొందుల ద్వారా శవాన్ని స్మశానానికి తరలించే టప్పుడు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ సమస్య నివారణకు రోడ్డు నిర్మాణం కూడా చేపట్టారు. ఈ అభివృద్ధి చేపట్టినందులకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో ఎస్సీ, బీసీ స్మశానం నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## దాబాలో మద్యం అమ్మినా తాగిన - కఠిన చర్యలు - ఎస్సై పి ప్రసాదరావు

మునగపాక మార్చి 4 మేజర్ న్యూస





మండలంలో నిర్వహిస్తున్న పలు ధాబాల్లో మంగళవారం ఎస్సై పి ప్రసాద్ రావు తన సిబ్బందితో రైడ్ చేసి 5 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశామని తెలిపారు, జిల్లా ఎస్పీ తుహాన్ సిన్హా ఆదేశాలు మేరకు ఎవరైనా దాబాల్లో మద్యాన్ని అనుమతించినట్లయితే సదరు దాబాని క్లోజ్ చేయడానికి వెనకాడబోమని హెచ్చరించారు, ధాబాల్లో మద్యం అమ్మిన, తాగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది లీలా కృష్ణ, రమణ,గణేష్,ధనరాజ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపద్దుల కమిటీలతో స్పీకర్ అయ్యన్నపత్రుడు సమావేశం.

### -నెలకు రెండుసార్లు కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచన.

నర్సీపట్నం మార్చి 4 మేజర్ న్యూస్:





స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అసెంబ్లీ సమావేశ మందిరంలో మంగళవారం 1. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, 2. ఎస్టిమేషన్ కమిటీ, 3. పబ్లిక్ అండర్‌టేకింగ్ మూడు ప్రజా పద్దుల కమిటీలతో ప్రాథమిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, కమిటీ సభ్యులందరూ చురుకుగా అసెంబ్లీ కార్యకలాపాల్లో పాల్గొనాలని సూచించారు. అలాగే, నెలలో రెండుసార్లు కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర గారు, మూడు కమిటీల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాపద్దుల కమిటీలతో అసెంబ్లీ సమావేశ మదిరంలో స్పీకర్ అయ్యన్నపత్రుడు సమావేశం.

### -నెలకు రెండుసార్లు కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచన.

నర్సీపట్నం మార్చి 4 మేజర్ న్యూస్:



స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం అసెంబ్లీ సమావేశ మందిరంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేషన్ కమిటీ, పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ.. మూడు ప్రజా పద్దుల కమిటీలతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ గారు మాట్లాడుతూ, అసెంబ్లీ కార్యకలాపాల్లో కమిటీ సభ్యులందరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. అలాగే, నెలలో కనీసం రెండుసార్లు కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర , మూడు కమిటీల చైర్మన్ లు , సభ్యులు పాల్గొన్నారు

## పూర్తిస్థాయిలో సంఘాల వివరాలు ఉండాలి

### - లోకోస్ యాప్ పై శిక్షణ తరగతులు

పార్వతీపురం రూరల్ మార్చి 4 (మేజర్ న్యూస్):



గ్రామస్థాయిలో నడుస్తున్న ప్రతి మహిళ పొదుపు సంఘం యొక్క పూర్తి వివరాలు ఆన్లైన్లో ఉండాలని, ప్రభుత్వం నుంచి వారు తీసుకుంటున్న పథకాలు యొక్క వివరాలు అలాగే బ్యాంకులిస్తున్న రుణాలు ,తిరిగి బ్యాంకులకు చెల్లిస్తున్న వడ్డీ అసలు తదితర పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలని డీజీఎం రాజు అన్నారు. లోకోస్ యాప్ పై మూడు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం స్థానిక మండల సమీక్ష కార్యాలయంలో ఏపిఎం బలగా సన్నీ బాబు అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా డిఎంజి మాట్లాడుతూ శిక్షణ తరగతులు మూడు రోజులు పాటు జరుగుతాయని ,ఇందులో సంఘాల బలోపేతంతో పాటు ఎస్బిహెచ్ వివో ప్రొఫైల్ ను పూర్తిగా అవగాహన చేసుకోవాలని అనుమానాలు సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ మూడు రోజులపాటు శిక్షణ తరగతులకు గాను కొమరడ ,గరుగుబిల్లి, పార్వతిపురం మండలాల నుంచి 18 మంది వివో ఏ లతోపాటు ఇద్దరు సీసీలు హాజరయ్యారు.

## మామిడి రైతులకు ఉద్యానవన శాఖ అండ



చీపురుపల్లి మార్చి 4 మేజర్ న్యూస్:

మామిడి పండించే రైతులకు ఈ ఏడాది ప్రభుత్వం సబ్సిడీ ధరకు కవర్లు మంజూరు చేస్తుందని మండల ఉద్యానవన శాఖ అధికారి సిహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మామిడి పండించే రైతులకు ఎటువంటి నష్టాలు రాకుండా మామిడి పిందే దశ నుండి రక్షణ కొరకు సబ్సిడీ ధరలపై కవర్లను మంజూరు చేస్తున్నామన్నారు. మామిడి రైతులు కవర్లను ఉపయోగించడం వలన మెరుగైన లాభాలను సాధించగలరని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి బంగినపల్లి, సువర్ణ రేఖ వంటి రకాల మామిడికాయలకు మామిడి పిందే నిమ్మకాయ సైజు దశలో ఉన్నప్పటి నుంచి కవరు వినియోగించడం వలన చీడపీడల నుండి మామిడి పంటకు రక్షణ లభిస్తుంది అన్నారు. పిందె దశలోనే కవర్లను కట్టడానికి రైతుకు లేబర్ ఖర్చు అయినప్పటికీ మామిడి సాగులో భాగంగా పలుమార్లు చేయవలసిన మందుల పిచికారి ఖర్చులు తగ్గుతాయని ఆయన తెలిపారు. సహజంగా సూర్యరశ్మి నుండి లభించే శక్తితో పాటు కవర్లో లో మామిడికాయలను భద్రపరచడం ద్వారా ఎటువంటి మచ్చలు, పురుగులు లేకుండా మంచి దిగుబడితో మామిడి పంట రైతుకు లభిస్తుందన్నారు. మామిడి పంటను పది రోజుల ముందు కోతకు సిద్ధం చేసినప్పుడు కవర్లను తొలగించే ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ విధానం ద్వారా మామిడికాయలు క్వాలిటీతో పాటు రుచిని కూడా అందిస్తాయని ఆయన వివరించారు. ఒక ఎకరాకు నాలుగు వేల కవర్లు అవసరం కాగా 50 శాతం సబ్సిడీ పై రెండు రూపాయల విలువగల ఒక్కో కవరుని రూపాయి కు మాత్రమే ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘము ద్వారా ఎక్కడ పంటకు అవసరమైన నాలుగువేల కవ ర్లను సబ్సిడీ ధర పై 4 వేల రూపాయలకే రైతులు పొందవచ్చునన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా కొనుగోలు చేసిన బిల్లులను కూడా అనుమతిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కవర్లు అవసరమైన రైతులు భూమికి సంబంధించిన వన్ బి, ఆధార్, బ్యాంక్ అకౌంట్, వివరాలను రైతు భరోసా కేంద్రాలకు సమర్పించి తమ సిబ్బంది ద్వారా సబ్సిడీల మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన వివరించారు. ఇప్పటికే గ్రామాల వారీగా మామిడి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పేరిపి విహెచ్ఎ ఆర్ సోనియా, పెదనడిపల్లి విహెచ్ఎ ఎం యామిని, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనకు వ్యతిరేకత ప్రారంభం

చీపురుపల్లి మార్చి 4 మేజర్ న్యూస్ :



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ఓటమి పాలు కావడం, స్వతంత్ర అభ్యర్థి గాదె శ్రీనివాసుల నాయుడు విజయం సాధించడం కూటమి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకత ప్రారంభం అయిందనడానికి నిదర్శనమని వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికల్లో పి ఆర్ టి స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసులనాయుడు ఘన విజయం సాధించినందుకు అతనికి అభినందనలు తెలియజేసుకుంటూ, ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ ఎన్నిక విజయం అనేది 8 నెలలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఇది చంద్రబాబు ప్రభుత్వం మీద ఉద్యోగుల తీవ్ర వ్యతిరేకత కి నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులే కాదు 8 నెలల చంద్రబాబు పరిపాలన మీద అన్ని వర్గాలు కూడా విసుగు చెందాయని, ఉద్యోగులకు హామీ ఇచ్చిన సిపిఎస్ రద్దు, ఇతర ఉద్యోగులకు రావలిసిన సదుపాయాలు ఇవ్వకపోవడం వంటి చర్యల పట్ల ఉద్యోగుల నుండి వ్యతిరేకత కనబరిచారు అన్నారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి అమలు చేయకపోవడం నిరుద్యోగులు గమనిస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతి కి బడ్జెట్ లో కేటాయింపులు లేవు సరి కదా రైతులకు రైతు భరోసా కూడా లేదు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడంతో ప్రజలకు కూటమి ప్రభుత్వ పాలన పట్ల వ్యతిరేకత కలిగిందన్నారు. గ్రూప్ 2 పరీక్షలకు నిరుద్యోగ యువతలో వ్యతిరేకత, మహిళలకు నెలకు రూ.1500 లేదు, చదువుకున్న పిల్లలకు అమ్మఒడి పథకం లేదు, మహిళకు ఉచిత బస్సు లేదన్నారు. అందుకే రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. తెలుగుదేశం మంత్రులు, ఎమ్మెల్యేలు, మండల, గ్రామ స్థాయి నాయకులు ప్రతి ఉపాధ్యాయుడు వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం బలపరిచిన రఘువర్మని గెలిపించమని పోలింగ్ బూతులు వద్ద పసుపు కండువాలు వేసుకొని కాళ్ళ వేళ్ళా బ్రతిమాలిన ఉపాధ్యాయ వర్గాలు ప్రభుత్వం మీద తమకు వున్న వ్యతిరేకతను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా నిరూపించారని వలిరెడ్డి శ్రీనివాసనాయుడు విమర్శించారు.

## రోగ నివారణకు ఆయుర్వేద వైద్యం మేలు

### -వెల్ నెస్ సెంటర్ డాక్టర్ విజయ్ కుమార్





నెల్లిమర్ల, మార్చి 4, మేజర్ న్యూస్:

రోగ నివారణకు ఆయుర్వేద వైద్యం ఎంతో మేలని సెంచూరియన్ వెల్ నెస్ సెంటర్ డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరు వ్యాధులు వచ్చిన తరువాత జాగ్రత్తలు తీసుకోవడం కంటే అవి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంగళవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయుర్వేదం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ప్రాణం పోసే వాడు దేవుడు.. ప్రాణం నిలబెట్టే వాడే వైద్యుడు అనే నానుడి తెలిసిందేనన్నారు. ప్రస్తుతము ఆయుర్వేదములో పంచకర్మ బాగా ప్రసిద్ధి చెందిందన్నారు. వాటిని పాటించడం ద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డాక్టర్ ఆయేష్ కాంత్ జెనా, ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. ఆచార్యులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపు ఉపాధ్యాయుల అందరి విజయం

### -గెలుపునకు కృషి చేసిన మిత్ర సంఘాలకు ధన్యవాదాలు -మూడవ మారు గెలుపు దేవుడిచ్చిన వరం లాంటిది -పి ఆర్ టి యు నాయకులు అప్పారావు



మక్కువ, మార్చి 4, మేజర్ న్యూస్ :-

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపు ఉపాధ్యాయుల అందరి విజయమని మండల పిఆర్టియు అధ్యక్షులు చింతాడ అప్పారావు పేర్కొన్నారు. మంగళవారం నాడు మక్కువలో పి ఆర్ టి యు అధ్యక్షులు చింతాడ అప్పారావు ఆధ్వర్యం లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపును పురస్కా రించుకొని అభినందలు తెలియపరచారు. ఆయన గెలుపు ఉపాధ్యాయులు అందరి విజయని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు. ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి ఆయన శక్తివంచన తో కృషి చేస్తారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపుకు కృషి చేసిన అన్ని మిత్ర సంఘాల నాయకులకు , ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్వార్థం తో పదవీ కాంక్షతో పోటీ ఇచ్చిన వారు కి ఉపాధ్యాయులు తమ ఓటు ద్వారా సరైన బుద్ధి చెప్పారని పి ఆర్ టి యు శాశ్వత సభ్యులు బివిఎస్ మూర్తి అన్నారు. శ్రీనివాసుల నాయుడు గెలుపు మిత్ర సంఘాల ఐక్యత ని రుజువు చేశాయన్నారు. శ్రీనివాసుల నాయుడు గెలుపుకు అన్ని వర్గాల ఉపాధ్యాయులు మద్దతు తెలపడం జరిగిందన్నారు . అందుకే మూడవ మారు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగా గెలుపొందించిన వరం ఆయనకి దక్కింది. ఆ దైవం శ్రీనివాసులు నాయుడు బుద్ధి బలం , ఆరోగ్యం అనుగ్రహించాలని ఉపాధ్యాయ సంఘాల తరఫున తాము కోరుకుంటున్నట్లు అప్పారావు మాస్టరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీటీఎఫ్ లింగం ప్రసాదరావు, పి ఆర్ టి యు జిల్లా నాయకులు మండల వెంకట్రావు ,శంబంగి ప్రభాకర రావు, బారు శంకర రావు, ఎం సత్యం నారాయణ, మండల ప్రధాన కార్యదర్శితో పాటు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ఎండలో విధులు నిర్వహణ.

### -కనీసం పట్టించుకోని పరీక్షల నిర్వహణ అధికారులు.





గుమ్మలక్ష్మీపురం, మార్చి 4, (మేజర్ న్యూస్).

ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను విద్యార్థులు లోపల ఫ్యాన్ల కింద పరీక్షలు రాస్తుంటే, వారికి ఏమైనా జరగరాని ఆరోగ్య సమస్యలు తలెత్తితే వారికి సపరిచర్యలు చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది బయట ఎండల్లో చెట్ల కింద విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పరీక్షలు రాస్తుంటే ఏమైనా ఆరోగ్య సమస్యలు తలికితే వారికి సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సఫారీ చర్యలు చేసేందుకు విధులు నిర్వహిస్తున్నారు. అది కూడా మండుటెండల్లో, చెట్ల నీడలో విధులు నిర్వహించడం పరిపాటిగా మారింది. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి మాత్రం ఏమైనా జరిగితే ఎవరు సపరిచార్యులు చేస్తారని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు ప్రశ్నలు కురిపిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎండల్లో విధులు నిర్వహిస్తూ, కనీసం తాగినందుకు మంచినీటి సౌకర్యం కూడా కల్పించకపోవడంతో సంబంధిత కళాశాల యాజమాన్యాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి కనీసం కళాశాలలో ఏదో ఒక గదిలో ప్రవేశం కల్పిస్తే విధులు నిర్వహించేందుకు ముందుకు వచ్చేందుకు వైద్య సిబ్బంది ఆసక్తిని కనబరిచే కనబరుస్తారని పలువురు ఆకాంక్షిస్తున్నారు

## గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: సిడిపిఓ





పార్వతీపురం రూరల్ మార్చి 4 (మేజర్ న్యూస్):

గర్భిణీలు వారి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని రక్తహీనత లేకుండా పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సిడిపిఓ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని డోకి శీల సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీలతో మాట్లాడుతూ వారి ఆరోగ్యం పై ఆరా తీశారు .క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని అలాగే ప్రాణాయామం, యోగా వంటివి చేయడం మూలంగా శరీరానికి కావలసిన ఆక్సిజన్ సక్రమంగా లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్రసవ సమయంలో కూడా సుఖ ప్రసాదం జరగడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని మహిళల్లో అవగాహన తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బంగారుతల్లితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్యంలో మణిపూస-భోగాపురపు వంశీ.





గుమ్మలక్ష్మీపురం, మార్చి 4, (మేజర్ న్యూస్).

మండలంలోని డుమ్మంగి గ్రామానికి చెందిన భోగాపురపు వంశీ భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చేతుల మీదుగా విశాఖపట్నంలో డాక్టర్ పట్టా అందుకున్నారు. వంశి చిన్నప్పటినుంచి డాక్టర్ కావాలని, ఏజెన్సీలో ప్రజలకు సేవ చేయాలని అన్నదే ఆయన చిరకాల వాంఛ.ఆ లక్ష్యంతోనే క్రమశిక్షణ, నిబద్ధతతో వైద్య విద్యను పూర్తి చేశారు. వంశీ ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు పాతపట్నం సెయింట్ మేరీస్ స్కూల్, ఇంటర్మీడియట్ విజయవాడ లో చదువుకున్న ఆయన ఎంసెట్ లో మంచి మార్కుల సాధనతో విశాఖ ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ ఫ్రీగా సాధించుకున్నారు. వంశి డాక్టర్ గా ఉద్యోగం పొందడం పట్ల గుమ్మలక్ష్మీపురం ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# భూ యజమానుల సమక్షంలో రీ సర్వే

### -జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ వెల్లడి -దలాయివలసలో చేపడుతున్న రీ సర్వేను పరిశీలించిన కలెక్టర్ శ్యాంప్రసాద-రైతులతో ముఖాముఖి నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ - తహసిల్దార్ పి బాలను పలు వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్





గరుగుబిల్లి, మార్చి 4, మేజర్ న్యూస్:

భూ యజమానుల సమ క్షంలో రీసర్వేను పారదర్శకంగా నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని దలాయివలస గ్రామంలో పైలెట్ గ్రామంగా చేపడు తున్న రీసర్వే ప్రక్రియను మంగళ వారం పరిశీలించారు.ఈసందర్భం గా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ రైతులతో ముఖా ముఖి నిర్వహిం చారు. రీసర్వేలో గ్రామ భూ విస్తీర్ణం, ఇప్పటి వరకు పూర్తి చేసిన సర్వే, ఇంకా చేపట్టనున్న సర్వే వివరాలను తాసిల్దార్ పి బాలను అడిగి తెలుసు కున్నారు. భూమి కొలతలు వేసే ముందు రైతులకు ఫాం -19 నోటీ సులు ఇస్తున్నది, లేనిది, అడంగల్ లోని రైతుల పేరు మీద ఉన్న భూమి విస్తీర్ణం కచ్చితంగా కొలతలు వేస్తు న్నారా, లేదా అనే విషయాలపై ఆరా తీశారు. భూ యజమానులకు నోటీ సులు జారీ చేసి వారి సమక్షంలోనే కొలతలు వేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో 676 ఎకరాల్లో సర్వే పూర్తి కావాల్సి ఉండగా, 573 ఎకరాలు సర్వే నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నోటీసులు అందించి వారి సమక్షంలోనే రోవర్ సహాయంతో ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి రైతులకు భూమిని అప్పగించాలని సూచించారు. సర్వేలో లోపాలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని భూ యజమాను లకు కోరారు. రీసర్వే కొలతలలో తేడా రాకుండా రైతులు చూసు కోవా లని కోరారు.సర్వేలో పొరపాట్లకు తావివ్వరాదని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. గ్రామ కంఠం భూమి గుర్తించి హద్దు లు నిర్ణయించాలన్నారు. చెరువు ఆక్రమణలను ఉపేక్షించేది లేదని, ఎక్కడైనా దురాక్రమణలు ఉంటే తొలగించేందుకు చర్యలు తీసుకోవా లని తాసిల్దార్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రెవెన్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాదరావు, వి ఆర్ ఓ వి.శ్రీనివాస్, సర్వేబృందం, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.



## వ్యవసాయ కార్మికులకు పని దినాలు పెంచాలి.

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు.



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 4, (మేజర్ న్యూస్).**

వ్యవసాయ కార్మికులకు ఉపాధి పనిదినాలు పెంచాలని, కూలీ రోజు రూ. 600లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం జియ్యమ్మ వలస మండల కేంద్రం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికులకు ఇంటి నిర్మాణానికి 3 సెంట్లు ఇళ్ల స్థలం, ఇళ్లు నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై మార్చి 12 న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేట్లు కు రూ. 5వేలు పారితోషకం ఇవ్వాలని, ప్రతి దళిత కాలనీకి 2 ఎకరాల స్మశాన స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమస్య ల పై మార్చి 12 న విజయవాడ లో మహా ధర్నా ఉందని,వ్యవసాయ కార్మికులు అందరూ మార్చి 11 న బయలు దేరి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బి.మోహన్ రావు, గిరిజన సంఘం నాయకులు కె.సీతారాం పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు క్రాష్ ప్రోగ్రాం

### -మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి -క్రాస్ ప్రోగ్రా%శీ%ను ప్రారంభించిన ఎంపీడీవో పైడితల్లి, ఏ ఈ గౌరీశంకర్రావులు - మంచినీటి బోరు బావులు మెరుగుకు చర్యలు



**గరుగుబిల్లి ,మార్చి4 ,మేజర్ న్యూస్:**

ప్రస్తుత వేసవి కాలంలో గ్రామ పంచా యతీల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు గాను క్రాస్ ప్రోగ్రా%శీ% నిర్వహిం చడం జరుగు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళ వారం ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివార ణకు సంబంధించి నిర్వహించనున్న క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైడితల్లి మాట్లాడుతూ ఆయా గ్రామపంచాయతీ లలో పూర్తిస్థాయిలో మంచినీటి బోరు బావులను మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన సామాగ్రిని మండల పరిషత్తుకు మంజూరైన నిధులతో కొనుగోలు చేయడం జరి గిందన్నారు. మండల ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ గోపి గౌరీశంక ర్రావు మాట్లాడుతూ మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీలలో క్రాష్ ప్రోగ్రాం నిర్వహణకు సంబం ధించి ముందుగా నిర్ణయించిన తేదీల లో బోరు బావులను మరమ్మత్తులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమములో ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, ఎంపీడీవో కార్యా లయం ఏవో నాలి అర్జునరావు, ఎన్ కులశేఖర్, బెంకిలి శ్రీనివాసరావు, నెల్లి ఈశ్వరరావు, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, రామిశెట్టి నిర్మల, డాకోజు సూర్య ప్రభాకర్,తదితరులు పాల్గొ న్నారు.

## డాక్టర్ రాధాకాంత్ మంచి వైద్య సేవలు అందించారు

### -.వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా ఎం.వినోద్ కుమార్.



**సీతానగరం,మార్చి4 మేజర్ న్యూస్ :**

వైద్యాధికారిగా డాక్టర్ రాధాకాంత్ మంచి వైద్య సేవలు అందించారని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా ఎం.వినోద్ కుమార్ కొనియాడారు. ఈమేరకు ఉన్నత వైద్య విద్యను అభ్యసించేందుకు వెళుతున్న డాక్టర్ రాధాకాంత్ కు పెదంకలాం పిహెచ్సీ లో మంగళవారం సిబ్బంది ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వైద్యాధికారిగా పిహెచ్సీ లో నాలుగున్నర ఏళ్లు కు పైగా వైద్య సేవలందించిన ఆమెకు ఇటీవల నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కౌన్సెలింగ్ లో గైనకాలజీ ఉన్నత విద్య కోర్సుకు ఎంపికయ్యారు.ఈ మేరకు అమలాపురం వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసించేందుకు వెళుతున్న నేపథ్యంలో డాక్టర్ ను అధికారులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిపరంగా ఇటు పిహెచ్సీ,అటు క్షేత్ర స్థాయిలో సిబ్బందికి తగు మార్గనిర్దేశనం చేస్తూ మంచి సేవలు అందించారని,ఆమె సేవలకు గుర్తింపుగా ఉత్తమ వైద్యాధికారి అవార్డు సొంతం చేసుకున్నారని తెలిపారు.నాణ్యతా ప్రమాణాల అమలు తీరులో కూడా పిహెచ్సీ ఎంపికై ధృవీకరించబడిందని అన్నారు.అంతకు మునుపు ఆమె మాదలంగి పిహెచ్సీ లో వైద్యాదికారిగా రెండేళ్లు పనిచేసి రెగ్యులర్ ప్రాతిపదికన పెదంకలాం వైద్యాధికారిగా నియమితులయ్యారు.వృత్తి పరంగా సిబ్బంది చక్కని సమన్వయంతో పని చేస్తూ సహకరించారని డాక్టర్ రాధాకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడిమియాలజిస్ట్ డా.శ్రీధర్, వైద్యాధికారులు డా. ఉష,డా పావని,డా రమ్య,వైద్యులు డా శిరీష,ఈఓ సూర్యనారాయణ వైద్య సిబ్బంది,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇల్లు నిర్మాణాలు పూర్తికి చర్యలు చేపట్టాలి

### -గృహ నిర్మాణ శాఖ డిఈఈ వెంకటరావు వెల్లడి -పెద్దూరు కాలనీలో ఇల్లు నిర్మాణాల పనులు పరిశీలించిన డిఈఈ -హౌసింగ్ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు,మరిశర్ల భాస్కరరావు లు...



**గరుగుబిల్లి, మార్చి 4, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రస్తుతం నిర్మాణం చేపడు తున్న పక్కా గృహాలను త్వరిత గతిన పూర్తి అయ్యేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉందని గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరావు అన్నారు. మండల పరి ధిలోని పెద్దూరు గ్రామంలోని కాలనీ లో పక్కా గృహాల నిర్మాణాలను మంగళవారం మండల గృహ నిర్మా ణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రస్తుతం ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు డిఈఈ వెంకట్రావు తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంత రం డిఈఈ వెంకట్రావు మాట్లాడు తూ పెద్దూరు కాలనీలో నిర్మాణం చేపడుతున్న పక్కా గృహాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పక్కా గృహాలు నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారు లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిం చాలని ఏ ఈ అఖిల్ నాయుడుకు సూచించారు. ఈపరిశీలనలో పెద్దూరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు,గృహ నిర్మాణ శాఖ వర్కు ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావులు వున్నారు.

## వేతనదారులకు కనీస వేతనం అందాలి

### -మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి - రావివలసలో పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి -పనులు జరిగే ప్రదేశంలో టెంట్ లు ఏర్పాటు చేయాలి



**గరుగుభిల్లి, మార్చి 4, మేజర్ న్యూస్:**

ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కనీస వేతనం అందాలని మండలపరిషత్ అభివృధి అదికారి జి పైడితల్లి అన్నా రు.మండల పరిధిలోని రావివలస గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను మంగళ వారం పరిశీలించారు.ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ముందుగా సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులు ముందుగా కొల తలు ఇవ్వాలని పేర్కొన్నారు.కనీస వేతనం ప్రతి ఒక్కరికి అందాలని, ఈమేరకు ఉపాధి హామీ పథకం సిబ్బంది వేతనదారులకు అవగా హన కల్పించాలని ఆదేశించారు. పనులు జరిగిన వెంటనే బిల్లులు అప్ లోడ్ చేయాలని తద్వారా సకాలంలో వేతనాల చెల్లింపులకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశా రు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగు తున్న నేపథ్యంలో పనిచేసే చోట నీడ ఉండే విధంగాను, త్రాగునీటి సౌక ర్యం కల్పించాలని తెలిపారు.ఈపరి శీలనలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డులు తొలగించిన వారిపై పిర్యాదు.

**కొత్తూరు మార్చి (మేజర్ న్యూస్ )**



న్యాయస్థానంలో వివాదం లో ఉన్న భూమిపై ఎటువంటి లావాదేవీలు జరపరాదనీ పెట్టిన హెచ్చరిక బోర్డులు దౌర్జన్యం గా తొలగించిన వారిపై కొత్తూరు పోలీసులకు పిర్యాదు చేసినట్లు కొత్తూరు చెందిన గుడ్ల ధనలక్ష్మి తెలియ జేశారు. తన కుటుంబ ఆస్తులు వివాదాల పై ఉన్న భూమి వద్ద పెట్టిన హెచ్చరిక బోర్డు ను దౌర్జన్యం గుడ్ల అశోక్ , గేదెల కాంతారావు అనే వ్యక్తులు తొలగించారని ఆమె ఈ నెల మూడవ తేదిన పోలీసులకు ధనలక్ష్మి ఇచ్చిన పిర్యాదు లో పేర్కొంది. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని పోలీసులకు కోరింది.

## చంద్రబాబును కలిసిన కోరాడ రాజబాబు

**ఆనందపురం మార్చి 4 మేజర్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ, భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గం లో ఉన్న సమస్యల గురించి తెలియపరిచినట్లు సమాచారం దానికి ఆయన. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యలూ పరిష్కారానికి హామీ ఇచ్చారని కోరాడ రాజబాబు తెలిపారు

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం ప్రదర్శనలు

### -పోర్టి ఫైడ్ బియ్యంతో వంటకాలు తయారీ - కొమరాడ ఐసిడిఎస్ పి ఓ గొట్టాపు సుగుణకుమారి - మహిళా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు - పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి తదితరులు



**గరుగుబిల్లి, మార్చి 4, మేజర్ న్యూస్:**

ఈనెల 8వ తేదీన నిర్వ హించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి గొట్టాపు సుగుణకుమారి అన్నారు. మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోర్టి ఫైడ్ బియ్యంతో వంటకాలు తయారీని ప్రదర్శించ దంతోపాటు హెల్దీ వుమెన్...హ్యాపీ ఉమెన్ పేరిట యోగా, ధ్యానం, తది తర కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా గర్భిణీలు, బాలింత లకు, బాలసంజీవిని కిట్ లను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పివో సుగుణకుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలకు అధిక పోషకాలు ఉన్న పోర్టి ఫైడ్ బియ్య మును అందజేయడం జరుగుతుంద న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చన్న వ్యాఖ్యలు హాస్యాస్పదం..

### - ఉపాధ్యాయ ఉద్యమాన్ని అవమానించేవిగా ఉన్నాయి. - ఉపాధ్యాయ ఐక్య ఫెడరేషన్..



**శ్రీకాకుళం జనవరి 4 మేజర్ న్యూస్ :**

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంత్రి అచ్చెంనాయుడు యునైటెడ్ టీచర్ ఫెడరేషన్ కు వైసీపీ ముసుగువేస్తూ చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్షుడు బాబూరావు, ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి మంత్రి వ్యాఖ్యలు ఉద్యమాన్ని అవమానపరిచే విధంగా ఉన్నాయని, యుటిఎఫ్ కు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని, గత ప్రభుత్వంలోనూ ప్రస్తుత ప్రభుత్వంలోనూ ఉపాధ్యాయుల హక్కులకై పోరాటం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, నేటి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానాలపై ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయుల తీర్పు అద్దం పట్టిందని, అధికార పార్టీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థి ఓటమి చెందడం దీనికి ప్రధాన నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ, ప్రభుత్వ విద్యను నాశనం చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తుందని, దీనిపై యుటిఎఫ్ పోరాటం చేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు, ఉద్యమాలకు యుటిఎఫ్ సిద్ధంగా ఉందని యుటిఎఫ్ నేతలు అన్నారు. యుటిఎఫ్ కు వైసీపీ ముసుగు వేయడం సరికాదని, వాస్తవానికి ఏపీటీఎఫ్ , పి ఆర్ టి యు అభ్యర్థులకు కూటమి ముసుగు వేయడం ద్వారా అధికార పక్షమే ఉపాధ్యాయ ఉద్యమంలో చీలికలు తెచ్చిందని వారు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బహిరంగంగా మద్దతు పలికిన అభ్యర్థి ఓటమి, విద్యారంగంలో అనుసరిస్తున్న విధానాలకు చెంపపెట్టు అని ఇప్పటికైనా గ్రహించాలని అన్నారు.ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ స్వతంత్రంగా పోటీ చేసిందని దానికి యుటియఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని వారు గుర్తు చేసారు.ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేసేటువంటి సంస్థ, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడే సంస్థ. రాజకీయాలు అంటగట్టడం సరికాదు. ప్రతిదీ రాజకీయ కోణంలో చూసేవారికి, మన ఎన్నికలను కూడా రాజకీయంగా మార్చిన వారికి యుటిఎఫ్ ను కూడా అదే పద్ధతిలో చూడటం గర్హనీయం.ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఈ ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన ఉపాధ్యాయ ఐక్య ఫెడరేషన్ స్థైర్యం దిగజారదని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యా వినాశకర విధానాలనే ఈ ప్రభుత్వం కొనసాగిస్తూ మరింత ప్రమాదకరంగా అమలు చేస్తున్నదని, వాటిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే దిశగా మా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని వారు స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర ,కోశాధికారి బి.రవికుమార్,గౌరవ అధ్యక్షులు కె వైకుంటారావు తదితరులు పాల్గొన్నారు.

## .డాక్టర్ తలగాపు ప్రియాంకకు అభినందన వెల్లువ.



**పలాస,మార్చి 04,మేజర్ న్యూస్.**

పలాస మండలం బ్రాహ్మణ తర్లా గ్రామానికి చెందిన తలగాపు బాబురావు కుమార్తె డాక్టర్ ప్రియాంక ఇటీవల కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల నుంచి ఎంబిబిఎస్ పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా గాండ్ల తెలుకల సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముఖులు,కుల పెద్దలు డాక్టర్ తలగాపు ప్రియాంకను అభినందించారు. సమాజంలో వైద్య వృత్తికి చాలా గౌరవం ఉందని,వైద్య వృత్తి చేపట్టిన డాక్టర్ తలగాపు ప్రియాంక మరింత బాధ్యతగా నైతిక విలువలు పెంపొందిస్తూ..మరెంతో ఉన్నతంగా ఎదగాలని పలువురు ఆకాంక్షించారు.

## భీమిలి కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాల బి. ప్రవల్లిక ఇన్ఫోసిస్ కోర్స్ లో ప్రతిభ





భీమునిపట్నం, మార్చి 04, మేజర్ న్యూస్ :

భీమునిపట్నం, గొల్లలపాలెం లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 10 వ తరగతి చదువుతున్న బి .ప్రవల్లిక ఇన్ఫోసిస్ కోర్స్ లో 175 సర్టిఫికెట్లు ముందుగా పూర్తి చేయడం వల్ల ఇంటర్నేషనల్ డిస్నీ ప్లస్ హాట్స్టార్ ( డిస్నీ ప్లస్ హాట్స్టార్ ) ప్లాట్ ఫామ్ నందు ఇంటర్వ్యూ కి ఎంపిక చేయబడింది. కావున ఆ ఛానెల్ వాళ్ళు ఏడష్టడ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎలవిస్ ఆంథోనీ,డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ ప్రతీక్,ఏడష్టడ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ యాటిన్ శుక్ల , అసోసియేట్ డైరెక్టర్ ,ఏడష్టడ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ వాళ్ళు విద్యాలయానికి వచ్చి ప్రవళ్ళిక ను ఇంటర్వ్యూ చేశారు. ఆ ఇంటర్వ్యూ కి ఎంపిక కాబడిన ప్రవళ్ళికను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జె. చంద్ర శేఖర్ రావు, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కలీషా బేగం గారు అభినందించారు. చంద్ర శేఖర్ రావు గారు మాట్లాడుతూ ఒకే విద్యార్థిని 175 సర్టిఫికెట్లు సాధించడం, తనను ఇంటర్వ్యూ చేయడానికి డిల్లీ నుండి డిస్నీ ప్లస్ హాట్స్టార్ ప్లాట్ ఫాం వాళ్ళు భీమునిపట్నం లో ఉన్న మా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకి రావడం హర్షించదగ్గ విషయం అని , తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో సమగ్ర శిక్షా మాజీ అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కీర్తిశేషులు బి . శ్రీనివాస్ రావు ఇన్ఫోసిస్ వారితో మాట్లాడి మన విశాఖపట్నం లో ఉన్న కేజీబీవిలలో చదువుతున్న విద్యార్థినులు ఈ కోర్సులు చేయడానికి అనుమతి తీసుకు వచ్చారు.ఇన్ఫోసిస్ ఆన్ లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ అయిన స్ప్రింగ్ బోర్డ్ లో ఉన్న టైమ్ మేనేజ్ మెంట్ కి సంబంధించి టైమ్ మేనేజ్ మెంట్, ఎలక్ట్రానిక్స్, హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్, డ్రోన్, రోబోటిక్ కోర్సులు, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ డేటా బేసిస్ మొదలైన కోర్సులు చేసి 100 సర్టిఫికెట్ లు సాధించింది.ఆగస్టు నెలలో విద్యాశాఖామంత్రి శ్రీ లోకేష్ గారు పాఠశాల సందర్శన సమయంలో ఈ విషయం తెలుసుకుని విద్యార్థినులను అభినందించి ఇంకా ఎక్కువ కోర్సులు చేయమని చెప్పారు.తరువాత ప్రస్తుత సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జె.చంద్ర శేఖర్ రావు, జీసీడో కలీషా బేగం గార్ల నేతృత్వ%శీ%లో కంప్యూటర్ టీచర్ జి.మహాలక్ష్మి సహకారంతో ప్రవలిక ఇప్పటికి 175 సర్టిఫికేట్ లు సాధించింది . ఇందు నిమిత్తం సోమవారం ఇంటర్నేషనల్ డిస్నీ ప్లస్ హాట్స్టార్ వాళ్ళు విద్యాలయానికి వచ్చి ఇంటర్వ్యూ షుట్ చేసారు.స్పెషలిస్ట్ లెర్నింగ్ ఇన్ఫోసిస్ సాయి నరేంద్ర వాడిరాజు మా స్టూడెంట్స్ ఇన్ని మంచి కోర్సులు చేయడానికి సహకరించారు.త్వరలో ఆ ఇంటర్వ్యూ వీడియో డిస్నీ హాట్స్టార్ లో ప్రచారం కాబోతుంది అని ప్రిన్సిపాల్ సంతోష%శీ% వ్యక్తం చేశారు.ఈ రోజు ఈ ఇంటర్వ్యూ లో పాల్గొన్న ప్రవలికను ప్రిన్సిపాల్ శ్రీమతి గంగా కుమారి,టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్,మరియు విద్యార్థినులు అభినందించారు.

## ఎల్.వి.ఆర్ విద్యార్థులకు సంతూర్ ఉపకార వేతనాలు..



నరసన్నపేట మార్చి 4 మేజర్ న్యూస్:

నరసన్నపేట పట్టణంలో ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విప్రో కేర్ సంస్థ అందించే సంతూర్ స్కాలర్షిప్ నిధులు మంజూరు చేయడం జరిగిందని కళాశాల సెక్రటరీ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న తెలియజేశారు. చదువు పట్ల ఆసక్తి ఉండి ఆర్థిక పరిస్థితులు కారణంగా చదువు ఆపకుండా కొనసాగించడానికి సంతూర్ స్కాలర్షిప్ విద్యార్థులకు చేయూత నిస్తుందని కళాశాల సెక్రటరీ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న అన్నారు. ఎల్విఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న 45 మంది విద్యార్థులు ఈ ఉపకార వేతనానికి ఎంపికయ్యారు ఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి 24,000 చొప్పున విప్రో సంస్థ నిధులు విడుదల చేసినట్లు, విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లో ఈ డబ్బులు జమ అయ్యాయని అన్నారు. ఎంపికైన విద్యార్థులకు మూడు సంవత్సరాల విప్రో సంస్థ ఈ ఉపకార వేతనం అందిస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించి ఉత్తమ భవిష్యత్తును అందుకోవాలని ఆమె సూచించారు. విప్రోసంస్తాందించిన సంతూర్ ఉపకార వేతనాలకు తమ పిల్లలు ఎంపిక కావడం పట్ల విప్రో సంస్థకు,కళాశాల యాజమాన్యంనకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసి హర్షాన్ని వ్యక్తం చేశారు.

## అవంతిలో ఎంటర్ప్రెన్యూర్షిప్ పైన అవేర్నెస్ ప్రోగ్రామ్



తగరపువలస, మార్చి 04, మేజర్ న్యూస్ :

స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎం.ఎస్.ఎం.ఈ టోల్ రూమ్ హైదరాబాద్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టూల్ డిజైన్ ఆధ్వర్యంలో మానేజ్మెంట్ స్టడీస్ విభాగం వారు ఎంటర్ప్రెన్యూర్షిప్ పైన ఒన్ డే ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టి. విజయ్ కృష్ణ కాంత్, ప్రిన్సిపాల్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎం.ఈ టోల్ రూమ్ హైదరాబాద్, ఎస్. వెంకటకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ విజయవాడ అలాగే కె.ఎన్.ఎస్. ప్రకాష్ రావు ఎం.డి అండ్ సీ.ఈ.వో గ్లోబల్ అకాడమీ ఫర్ టెక్నాలజీ అండ్ స్కిల్స్నుండి హౌజరైె సిబ్బందికి మరియు విద్యార్థులకు పరిశ్రమల స్థాపన మరియు ఉద్యోగావకాశాలు పైన అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనా విధానాన్ని మార్చుకోవడం మరియు పరిశ్రమలు స్థాపనపైన అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, మానేజ్మెంట్ విభాగాధిపతి డా. యు. రాము గారు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలన గాడి తప్పింది..

### - ఆక్రమణలు అడ్డుకోవడంలో విఫలం.- త్రాగునీటి సరఫరా లో నిర్లక్ష్యం.- వేసవి దృష్ట్యా పట్టణ ప్రజల దాహార్తి తీర్చండి..- టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి జామి వెంకటరావు.



నరసన్నపేట మార్చి4 మేజర్ న్యూస్:

నరసన్నపేట పట్టణంలో గత 15 రోజుల నుండి త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తి దాహం కేకలు వినిపిస్తున్నాయని, పట్టణంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని, గ్రామపంచాయతీ త్రాగునీటి సరఫరా లో విఫలం అయిందని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి జామి వెంకట్రావు ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. మేజర్ పంచాయతీలో పాలన గాడి తప్పిందని, గ్రామపంచాయతీ పరిధిలో ఆక్రమణలు పెరిగాయని, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, వాటిని అడ్డుకోవడంలో పంచాయతీ అధికారుల విఫలమయ్యారని, ప్రస్తుతం త్రాగునీటి సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత 15 రోజుల నుండి పట్టణానికి త్రాగునీటి సరఫరా చేసే బోర్ వెల్ పూర్తిగా పాడవ్వడం వల్ల సమస్య ఏర్పడిందని పరిష్కరించవలసిన గ్రామపంచాయతీ అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, ప్రస్తుతం రెండో బోర్వెల్ కూడా పాడవడంతో పట్టణానికి త్రాగునీటి కొరత ఏర్పడిందని, వెంటనే చర్యలు చేపట్టవలసిన గ్రామపంచాయతీ అధికారులు స్పందించకపోవడంతో త్రాగునీటి సమస్య తీవ్ర స్థాయికి చేరుకుంటుందని వెంకట్రావు అన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టి త్రాగునీటి సరఫరా చేయాలని ఆయన గ్రామపంచాయతీ సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా నీటి సరఫరా లో నిర్లక్ష్యం వేదాలని ఆయన అన్నారు.

## ఈపీడీసీఎల్ లైన్ మెన్ కు జాతీయ అవార్డు






విశాఖపట్నం, మార్చి 4, మేజర్ న్యూస్ :

ఏపీఈపీడీసీఎల్ లైన్మెన్ గా అత్యుత్తమ పనితీరు కనబరచిన చింతూరు లైన్ ఇన్స్పెక్టర్ కె.గణేష్ జాతీయస్థాయిలో ఉత్తమ లైన్మెన్ అవార్డు ను సాధించారని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమ, గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు ఎంతో శ్రమిస్తున్న లైన్మెన్ల సేవలను గుర్తించి వారికి ధన్యవాదాలు తెలిపేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆధ్వర్యంలో థాంక్ ఏ లైన్మెన్ పేరిట లైన్మెన్ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఏటా మార్చి 4న నిర్వహిస్తోందని సీఎండీ తెలిపారు. సంస్థ పరిధిలోని అన్ని సర్కిళ్లలో లైన్మెన్ దివస్ ను ఘనంగా నిర్వహించామని తెలిపారు. వర్షాలు, వరదలు, తుఫాన్ వంటి ప్రతికూల పరిస్థితులలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అంకితభావంతో రేయింబవళ్ళు పని చేస్తూ విద్యుత్ వెలుగులు అందించేందుకు కృషి చేస్తున్న లైన్మెన్లకు సీఎండీ లైన్మెన్ దివస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేసేందుకు ఈపీడీసీఎల్ అన్ని చర్యలు తీసుకుంటోందని లైన్మెన్లు విధి నిర్వహణలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన లైన్మెన్ దివస్ కార్యక్రమంలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ ఘనశ్యామ్ చేతుల మీదుగా ఏపీఈపీడీసీఎల్ లైన్మెన్ గా అత్యుత్తమ పనితీరు కనబరిచి ఉత్తమ లైన్మెన్ అవార్డు ను అందుకున్న కె.గణేష్ తో పాటు, ఉత్తమ లైన్మెన్లు గా ప్రశంసలు పొందిన అనకాపల్లి సర్కిల్ కు చెందిన బి.మాణిక్యాలరావు, పార్వతీపురం సర్కిల్ పి.సింహాచలం కు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ లైన్మెన్లకు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

## త్రాగునీటికి ప్రథమ ప్రాధాన్యం : మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్.

### - 15 రోజులు ఒక్క పూట మాత్రమే త్రాగునీరు.- ప్రజలు సహకరించాలని సర్పంచ్ విజ్ఞప్తి.



నరసన్నపేట మార్చి 4 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధి లోని త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని సర్పంచ్ బూరల్లి శంకర్ అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయితీ ఈవో,త్రాగునీటి సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి త్రాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులను తెలుసుకున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన త్రాగు నీటిని సరఫరా చేసే రిగ్గు మరమ్మతుల కారణంగా సమస్య ఏర్పడిందని, పనులు పూర్తి చేసేందుకు 15 రోజులు పడుతుందని, అంతవరకు ఒక్క పూట మాత్రమే పట్టణంలో త్రాగునీటి సరఫరాకు అవకాశం ఉంటుందని, ప్రజలు విషయాన్నీ గమనించి సహకరించాలని సర్పంచ్ శంకర్ విజ్ఞప్తి చేశారు. రిగ్గు నిర్వాహణ పనులు యంత్రాల సహాయంతో నిర్వహించలేమని , మనుషులతో మాత్రమే పనులు నిర్వహణ చేయాలని, అందువల్ల 15 రోజులు సమయం పడుతుందని ఆయన అన్నారు. సామాజిక మాధ్యమాలలో గ్రామపంచాయతీ పాలనాపరమైన విషయాలు పట్ల చేస్తున్న ప్రచారాలు వాస్తవం కాదన్నారు. గ్రామపంచాయతీ త్రాగునీరు పారిశుధ్యం నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రజలు, నాయకులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని సర్పంచ్ అన్నారు.

## శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చ రల్ యూత్ అకాడమీ రూపా కుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సలయము






మార్చి 4 మేజర్ న్యూస్

మహారాణిపేట భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం ఆధ్వర్యంలో నేడు ప్రకృతి చికిత్సల ఆవరణలో విశ్రాంత ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ బుచ్చిరాజు గారి అభినందన సభ ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎన్ ఏ ఎన్ మూర్తి పిల్లల వైద్య నిపుణులు మరియు డాక్టర్ ఎన్ సుబ్రహ్మణ్యం న్యూరో సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్ కే కృష్ణ కిషోర్ ప్రముఖ ఈ ఎన్ టివైద్య నిపుణులు డాక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ మరియు విశాఖ నగర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురామరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ ఏ ఎన్ మూర్తి మాట్లాడుతూ నిస్వార్థ సేవలు గుర్తింపునిస్తాయని సేవలో ఆనందం ఉన్నదని అన్నారు డాక్టర్ బుచ్చిరాజు వ్యక్తిత్వము గొప్పదని ప్రిన్సిపాల్ గా నాణ్యమైన ఉన్నతమైన సేవలందించారని కొనియాడారు గౌరవ అతిథి డాక్టర్ ఎన్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ బుచ్చిరాజు మెడికల్ కాలేజ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలియజేశారు డాక్టర్ కృష్ణ కిషోర్ బుచ్చిరాజు అంకిత భావాన్ని సమయపాలనను పాటించారని ప్రతి విద్యార్థి వీరి అడుగుజాడలలో నడవాలని కోరారు బిజెపి అధ్యక్షులు శ్రీ పరుశురామరాజు ప్రసంగిస్తూ బుచ్చిరాజు గారు నిగర్వి నిడారంబరుడని సమాజంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నారని భావి జీవితము వీరి ఆనందంగా గడపాలని కోరారు ఈ సందర్భంగా డాక్టర్ బుచ్చిరాజుకి ప్రకృతి చికిత్స ఆలయం మరియు బిజెపి వైద్య విభాగము,కేజీహెచ్ స్ట్రీట్ వెండర్స్, నైట్ ఫుడ్ కోర్ట్ , పద్మనాభ మండలం బిజెపి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఏపీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, ప్రొఫెసర్ పుల్లారావు, డాక్టర్ శ్రీ లక్ష్మి, టమటపు నాగమణి, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, చొక్కాకుల రాంబాబు, ఓ అల్లర్ల్వె వెంకటేశ్వరరావు, దేవర చంద్రశేఖర్ రామారావు, గోవింద్ సుశీల సత్యనారాయణ, మచ్చ సోమేష్, కే ఈశ్వరరావు ఎర్నాయుడు, శారద, సన్యాసమ్మ,, తోటమ్మ, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు ఘనంగా సన్మానించారు

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎత్తివేత

విశాఖపట్నం, మార్చి 4, మేజర్ న్యూస్

రాష్ట్రంలో వివిధ చోట్ల గ్రాడ్యుయేట్, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడటం, ఇతర ప్రక్రియలు ముగియటంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎత్తివేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అన్ని కార్యక్రమాలు యథావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

## సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి -మున్సిపల్ కమిషనర్ రామారావు



పలాస,మార్చి04,మేజర్ న్యూస్.

పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘంలో ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెస్ ఎం ఇ వర్కింగ్ ఫ్రమ్ హోం సర్వేల ప్రగతి పై అడ్మిన్ కార్యదర్శులు,ఎమినిటీ కార్యదర్శులతో మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో సర్వేలను తొందరగా పూర్తి చేయాలని,సర్వేలపై అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకొనుటకు కూడా వెనుకాడేది లేదని కమిషనర్ సెక్రటరీలను హెచ్చరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి ప్రభాకర్ రావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్,అడ్మిన్ కార్యదర్శులు,ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ సర్వే పనులు పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



మునగపాక మార్చి 4 మేజర్ న్యూస్

అనకాపల్లి బైపాస్– అచ్యుతాపురం రోడ్డు విస్తరణ సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు, నాగులపల్లి బైపాస్ జంక్షన్ వద్ద ఆర్ అండ్ బి,రెవెన్యూ, వి.ఎం.ఆర్.డి, సర్వేయర్లు శాఖ అధికారులు ఆధ్వర్యంలో రహదారి విస్తరణ సర్వే పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పరిశీలించారు, నాలుగు శాఖల అధికారులు సమన్వయంతో త్వరగా సర్వే పనులు పూర్తి చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని సూచించారు, అలాగే రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయే వారికి ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో ఆయేషా బేగం, ల్యాండ్ అండ్ రికార్డ్స్ విభాగం ఏడీ గోపాలకృష్ణ, వి ఎం ఆర్ డి ఏ అధికారులు, మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, సర్వేయర్లు, రోడ్డు విస్తరణ బాధితులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ కార్యకర్తను పరామర్శించిన పిట్ట సురేష్



తగరపువలస, మార్చి 04, మేజర్ న్యూస్ :

ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన తెలుగుదేశం సీనియర్ కార్యకర్త అవునాపు శ్రీనివాసరావుని పరామర్శించిన టిడిపి పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్. చిట్టివలసలో స్థిరపడిన శ్రీనివాసు వృత్తిపరంగా తాపీ మేస్త్రి గా భీమునిపట్నం, చిట్టివలస పరిసర ప్రాంతాల్లో సుపరిచితుడు. ఇతనికి చదువు లేకపోయినా తెలుగుదేశం పార్టీ మీద ఉన్న అభిమానంతో పార్టీ కార్యక్రమాలు ఎక్కడ జరిగిన తెలిసిన వెంటనే పాల్గొనడానికి ఉత్సాహం చూపిస్తాడు. ఇటీవల అతనికి గుండెకు కఫం పట్టడం వలన దగ్గు రావడం తీవ్రమై తద్వారా అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు విశాఖపట్నం ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా 5 రోజుల వైద్యం చేయగా ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలపగా ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేసి ఇంటికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ వార్త ఆలస్యంగా తెలుసుకున్న పిట్ట సురేష్ వారి ఇంటికి వెళ్లి శ్రీనివాసుని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భీమవరపు ప్రకాష్, అల్లు రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వాస్తుల దుర్వినియోగం..

### - చర్యలు చేపట్టండి తహసిల్దార్ కు వినతి పత్రం.- జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్.



జలుమూరు మార్చి 4 మేజర్ న్యూస్ :

జలుమూరు గ్రామంలో గత 5 సంవత్సరాలుగా గ్రామంలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ భవనము, త్రాగునీటి మోటారు తన సొంత అవసరాల కోసం వాడుకోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే వైసిపి నాయకులుపై చర్యలు తీసుకోవాలని జలుమూరు మండలం తహసిల్దార్ కు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందించడం జరిగిందని అన్నారు. జలుమూరు గ్రామ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## గాదె గెలుపుపై పీఆర్టీయూ హర్షం.



దుంబ్రిగుడ, మార్చి 3, మేజర్ న్యూస్:-

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపును హర్షిస్తూ పీఆర్టీయూ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య ఆధ్వర్యాన కేకును కట్చేసి సంబరాలను చేసుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిబద్ధతతో కృషి చేస్తున్న గాదెకు పట్టం కట్టడం అభినందనీయమన్నారు. ఆయన గెలుపు ఉపాధ్యాయుల కృషి ఉండడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర నాయకుడు ధర్మ, చిన్ని, రాంప్రసాద్, మధుసుదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిసీలించిన ఎంపిడిఓ గీతాంజలి



సీతంపేట మార్చి 4 మేజర్ న్యూస్

టిటుకుపాయి సచివాలయం పరిధిలోని హౌస్ హోల్డ్ వివరాలలో, మరణించిన వ్యక్తులు యొక్క పున పరిశీలనకై కుసుమూరు, టిటుకుపాయిగూడ, టిటుకుపాయి గ్రామాలు సందర్శించడం జరిగినది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో జరుగుతున్న రోడ్లు మరియు ప్రహరీ గోడ పనులను పరిశీలించడం జరిగినది. టిటుకుపాయి గ్రామంలో ఇంటర్నల్ రోడ్, దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ పనులు మరియు దోనుబాయ్సా సీ రోడ్లు, గుమ్మడ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ పనులను పరిశీలించారు గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగస్తులను త్వరితగతిన వర్క్ ఫ్రం హోం సర్వే పూర్తి చేయాలని ఆదేశించడం జరిగినది. ఇంటి నుంచి పనిచేస్తున్న వారు మరియు ఇంటి నుంచి పనిచేయటానికి ఆసక్తి ఉన్నవారు, 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల మధ్య వయసు ఉన్న గ్రామస్తులను తప్పనిసరిగా ఈ సర్వేలో నమోదు చేయాలని చెప్పడం జరిగినది. వేసవికాలంలో ప్రతి గ్రామంలో నీటికి ఇబ్బంది రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామాల్లో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేయించాలని గ్రామస్తులు అందరికీ అవగాహన కల్పించడం జరిగినది. పంచాయతీ కార్యదర్శి డి.రాజశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అరవింద్, మహిళా పోలీస్ విజయశాంతి, డిజిటల్ అసిస్టెంట్ అమల, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌తో స్వర్ణాంధ్ర పునర్నిర్మాణం దిశగా అడుగులు

**- కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో పూర్తిస్థాయిలో బడ్జెట్ - వైసీపీది అంతా విధ్వంసకర, అరాచక పాలన - గత ప్రభుత్వ పాలనలో 60 శాతం మూలధనం తగ్గింది - ప్రస్తుతం సుపరిపాలన దిశగా సాగుతున్నాం - నియోజవర్గ అభివృద్ధిని చేపడుతున్నాం - శ్రీకాకుళం నియోజకవర్గంలో 18 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం. - అసెంబ్లీలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ భావోద్వేగ ప్రసంగం**



శ్రీకాకుళం, మార్చి 04, మేజర్ న్యూస్:

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అభివృద్ధి... సంక్షేమం... ఏడాదికి కేటాయింపులు... దీర్ఘకాలిక లక్ష్యాలు.. 'స్వర్ణాంధ్ర-2047' సాధన దిశగా అడుగులు వేసేలా రూపకల్పన చేసిన ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్‌కు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా నడిస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్ మంగళవారం భావోద్వేగ ప్రసంగం చేశారు. వైసీపీది అంతా విధ్వంసకర, అరాచక పాలన సాగిందన్నారు. వ్యవస్థలను పూర్తి నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన వ్యయం అవసరమని, ఇప్పుడు పెట్టే మూలధన వ్యయమే (క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్) రేపు సంపద సృష్టిస్తుందని తెలిపారు. అభివృద్ధికి బాటలు వేస్తుందని వివరించారు. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందన్న ప్రాథమిక సూత్రాన్ని పాటించి... దీనికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని స్పష్టం చేశారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసింది అన్నారు. జగన్ పాలనలో 60 శాతం తగ్గిన మూలధన వ్యయాన్ని కూటమి ప్రభుత్వం ఇప్పుడు గాడిలో పెట్టిందని వివరించారు. పెట్టుబడుల వ్యయాన్ని రెట్టింపు చేసి... ఏకంగా రూ.40,635 కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేశారని, సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలోని హామీల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించి మాట నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్... గత ప్రభుత్వ విధ్వంసం తర్వాత ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని ప్రతిపాదించిన గొప్ప బడ్జెట్ అని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సంతులిత బడ్జెట్‌ని ఆర్థిక మంత్రి కేశవ్ ప్రవేశ పెట్టారని కొనియాడారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అత్యుత్తమమైన బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయ రంగంతో పలు రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు వంటివి చూస్తుంటే గత ప్రభుత్వంలా ఓట్ల కోసం కాకుండా రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన అత్యుత్తమమైన బడ్జెట్‌గా ఉందని తెలిపారు. స్థానిక సంస్థల నిధులను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ వాటిని ఎటు మళ్లించిందో కూడా తెలయకుండా వైసీపీ పాలన సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.2,400 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 2014-19 వరకు ఎంత పనిచేశామో, ఎక్కడైతే టీడీపీ ప్రభుత్వం నిలిపివేసిందో గత ఐదేళ్లుగా అక్కడే ఉండిపోయిందని ఈ రోడ్డులో ఎందరో ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఆమదాలవలస- శ్రీకాకుళం రోడ్డును రూ.16 కోట్లతో పూర్తి చేశామని వివరించారు. అలాగే శ్రీకాకుళం నియోజకవర్గంలో 18 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. గతంలో ధాన్యం కొనుగోలు చేస్తే నాలుగైదు నెలలు గడిచినా రైతుకు సొమ్ము అందే పరిస్థితి ఉండేది కాదని ప్రస్తుతం రూ.24 గంటల్లో వారికి నిధులు జమ చేస్తున్నామని వివరించారు. గతంలో ఇసుక అందుబాటులో లేక ఎందరో భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.ఐదు వేలు పలకగా, ప్రస్తుతం తన ప్రభుత్వం రూ.700కే అందిస్తున్నామన్నారు. ఇది సుపరిపాలన అంటే అని తెలిపారు. గతంలో కౌరవసభగా ఉండేదని ప్రస్తుతం గౌరవ సభగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గాదే విజయం-ఉత్తరాంధ్రకు ఉత్తమం.

### -ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలక దేవానంద్ హర్షం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 4, (మేజర్ న్యూస్).

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీగా పోటీచేసి ఘనవిజయం సాధించిన మిత్రుడు,స్నేహశీలి గాదె శ్రీనివాసులు నాయుడుకి ఎస్సీ ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా కార్యదర్శులు పాలక దేవానంద్,నారాయణ రావు,మోస,మరియు సంఘ నాయకులు అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా దేవానంద్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీనివాసులు నాయుడు ఉపాద్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాలని కోరారు.

## పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి.

### -జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి శిరీష రాణి కోరిన పట్టణ పోలీసులు.

అనకాపల్లి, మార్చి 4, మేజర్ న్యూస్:



మండలంలోని తుమ్మపాల, కొత్తూరు మేజర్ పంచాయతీలతో పాటు సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలోని ఆయా పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పట్టణ పోలీసులు కోరారు. ఈ మేరకు జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి ఆర్ శిరీషరాణిను మంగళవారం అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ వేంకటేశ్వర రావులు కలిసి అభ్యర్థన పత్రం అందజేశారు. అనంతరం సీఐ విజయ కుమార్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర ముఖ్యమని, పట్టణ ప్రాంతానికి సమీపంలో ఉన్న పై మూడు పంచాయతీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు పంచాయతీ నిధులు కేటాయించాలని కోరామన్నారు. అలాగే పట్టణంలో నివసించే ప్రజలు సుదూర ప్రాంతాల యాత్రలకు, క్యాంప్ లకి వెళ్ళినప్పుడు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఆయా ప్రాంత సరళిని అనుసరించి అవసరమైనప్పుడు లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్ (ఎల్ హెచ్ఎంఎస్) ను అమరుస్తామని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

నెల్లిమర్ల, మార్చి 4, మేజర్ న్యూస్:



మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని పోలీసుల ఆధ్వర్యంలో నెల్లిమర్ల నగర పంచాయతీ, మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సమాజంలో మహిళల భద్రత, సోషల్ మీడియా పట్ల వ్యవహరించాల్సిన తీరు, మహిళల సంక్షేమంలో పురుషుల పాత్ర తదితర అంశాలపై విద్యార్థులకు ఈ పోటీలు చేపట్టారు. విద్యార్థులు చురుగ్గా ఈ పోటీల్లో పాల్గొని, చక్కగా తమ భావాలను వెల్లడించారు. నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి.

### -జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి శిరీష రాణిను కోరిన పట్టణ పోలీసులు.

అనకాపల్లి, మార్చి 4, మేజర్ న్యూస్:

మండలంలోని తుమ్మపాల, కొత్తూరు మేజర్ పంచాయతీలతో పాటు సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలోని ఆయా పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పట్టణ పోలీసులు కోరారు. ఈ మేరకు జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి ఆర్ శిరీషరాణిను మంగళవారం అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ వేంకటేశ్వర రావులు కలిసి అభ్యర్థన పత్రం అందజేశారు. అనంతరం సీఐ విజయ కుమార్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర ముఖ్యమని, పట్టణ ప్రాంతానికి సమీపంలో ఉన్న పై మూడు పంచాయతీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు పంచాయతీ నిధులు కేటాయించాలని కోరామన్నారు. అలాగే పట్టణంలో నివసించే ప్రజలు సుదూర ప్రాంతాల యాత్రలకు, క్యాంప్ లకి వెళ్ళినప్పుడు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఆయా ప్రాంత సరళిని అనుసరించి అవసరమైనప్పుడు లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్ (ఎల్ హెచ్ఎంఎస్) ను అమరుస్తామని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా బొడ్డపాడు జెస్సి టీం.



పలాస,మార్చి 04,మేజర్ న్యూస్.

పలాస మండలం బొడ్డపాడు యువజన సంఘం 71వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 1వ తేదీ నుంచి మూడో తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ పలాస మండలం బొడ్డపాడు గ్రామానికి చెందిన జెస్సి టీం విజేతగా నిలిచింది.మూడు రోజులు పాటు ఈ పోటీలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఈ పోటీలలో జెస్సి కబడ్డీ టీమ్ ప్రథమ స్థానం కైవసం చేసికోగా వారికి నగదు 40 వేలురూపాయలు,షీల్డ్ బహుకరించారు.జెస్సి ఈవెంట్స్,శ్రీ కామేశ్వర ఎర్త్ మూవర్స్ అధినేత కిక్కర ఢిల్లీరావు వీటిని స్పాన్సర్ చేశారు.ఈ ప్రైజ్ బొడ్డపాడు యువజన సంఘం అధ్యక్షులు తామాడ క్రాంతి చేతులమీదుగా బహుకరించారు.ద్వితీయ బహుమతి బహడపల్లి జట్టు నిలవగా,ఈ జట్టు కు నగదు 30 వేలు రూపాయలు,షీల్డ్ బహుకరించారు. ప్రవాస బొడ్డపాడు గ్రామానికి చెందిన అండమాన్ సి సి డబ్ల్యూ ఎస్ డైరెక్టర్ బొడ్డు రామారావు ఈ ప్రైజ్ ను స్పాన్సర్ చేయగా,జైభీమ్ యువజన సంఘం అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.తృతీయ బహుమతి వైజాగ్ వారియర్స్ దక్కించుకోగా వీరికి నగదు 20 వేలు రూపాయలు,షీల్డ్ పద్మనాభ పురం కు చెందిన శ్రీ మణికంఠ ఎర్త్ మూవర్స్ యాజమాని కొండే యుగంధర్ స్పాన్సర్ చేసి అతను చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.అలాగే నాలుగో బహుమతి విజయనగరం దక్కించుకోగా వీరికి నగదు 10 వేలు రూపాయలు,షీల్డ్ సాయినగర్ కు చెందిన అమరావతి ధాబా ఓనర్ కరగాన కుమార్ స్పాన్సర్ చేశారు.ఈ ప్రైజ్ ను వారి ప్రథమ పుత్రుడు కరగాన సుధా చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.ఇక బెస్ట్ అవార్డ్స్ బెస్ట్ రైడర్ విజయనగరం కు చెందిన ప్రసాద్ గెలుచుకోగా ఈయన ప్రో కబడ్డీ లీగ్ లో తెలుగు టైటన్స్ కు సెలెక్ట్ అవ్వడం గమనార్హం.ఈయన కు బొడ్డపాడు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు జగన్ చేతుల మీదుగా అవార్డు బహుకరించారు.అలాగే బెస్ట్ డిఫెండర్ బహడపల్లి కు చెందిన కోట పవన్ కు దక్కగా ఈయనకు ఫార్మర్ నేషనల్ ప్లేయర్ రెయ్య మోహన్ రావు చేతులమీదుగా అందివ్వడం జరిగింది.బెస్ట్ ఆల్ రౌండర్ జెస్సి కబడ్డీ టీమ్ కు చెందిన పవన్ కు దక్కగా ఈయనకు బొడ్డపాడు యువజన సంఘం కార్యవర్గ సభ్యుడు బొడ్డు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుకరించారు.అలాగే మ్యాచ్ రిఫరీస్ అండ్ ఆల్ ఆఫీసియల్స్ కు వ్యక్తిగత అవార్డ్స్ బహుకరించారు.విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో బి వై ఎస్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథి లుగా జె బి ఓ ఎస్ ప్రెసిడెంట్ కిక్కర ఢిల్లీరావు,అన్నదాత రైతు సంఘం అధ్యక్షులు రాజాం శ్రీనివాస్,పెద్దలు రాజాం గుణవంతు, బత్తిని వాసు,బొడ్డు సింహాద్రి,సైనిక్ యూనియన్ అధ్యక్షులు తామాడ రామారావు,మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనరావు,మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతనపల్లి గీతమ్మ, స్త్రీ విముక్తి మహిళా సంఘం అధ్యక్షరాలు రాజాం పద్మ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గర్తం తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ శ్రీకాంత్ నగర్ లో ఇసుక పై జారి పలువురు గాయాలు

### - నిర్లక్ష్యం వహిస్తున్న జీవీఎంసీ అధికారులు, కాంట్రాక్టర్లు

మార్చి 4, మేజర్ న్యూస్



జీవీఎంసీ, 13వ వార్డు శ్రీకాంత్ నగర్, రోడ్డు నెంబర్ 12 లో ప్రజల అవసరాల కోసం జీవీఎంసీ నిధులతో నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాణ పనులు కోసం తెచ్చిన ఇసుక ను వృధాగా రోడ్డుపై వదిలేయడంతో వాహనదారులు , పాదచారులు జారిపడి గాయాల పాలవుతున్నారు . గాలి వేస్తే ఎదురుగా ఉన్న ఇళ్లల్లోకి ఇసుక వెళ్ళిపోతుంది. ఎన్నోసార్లు దినికి సంబంధించిన కాంట్రాక్టర్ గాని, జీవీఎంసీ అధికారులు గానీ ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారణం అవుతున్న ఈ ఇసుకను అక్కడ నుంచి తీసివేయాలని స్థానికులు కోరారు.

## పోలీసు శాఖ మహిళలకు ఎల్లప్పుడు అండగా ఉంటాది

### -అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సిఐ స్వామి నాయుడు

కశింకోట, మార్చి 4, మేజర్ న్యూస్



మహిళలకు పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటదని కసింకోట సిఐ కళ్ళు సోమనాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా కశింకోట పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది కలిసి సెయింట్ జాన్స్ స్కూల్లో వక్తృత్వ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళల హక్కులు, మహిళా సాధికారత, సమానత్వం వంటి విభిన్న అంశాలపై ప్రసంగించారు.ఈ పోటీ ద్వారా విద్యార్థులలో భావప్రకటన సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, మహిళా సాధికారతపై అవగాహన పెంచే దిశగా పోలీసులు ఎంతో చొరవ చూపారన్నారు.కశింకోట పోలీస్ స్టేషన్ సి ఐ అల్లు స్వామి నాయుడు మాట్లాడుతూ, మహిళల భద్రత, హక్కులు, సమాజంలో వారి స్థానం గురించి యువతకు అవగాహన కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మనోజ్ కుమార్ పాఠశాల సిబ్బంది, బాలికలు, పాల్గొన్నారు.

# పీఎం జన్ మన్ పనులు వేగవంతం కావాలి.

## -పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ.










**గుమ్మలక్ష్మీపురం, మార్చి 4 (మేజర్ న్యూస్).**

కురుపాం మండలం, గుమస్తాపురం మండలంలో నిర్మితమవుతున్న పీఎం జన్ మన్ పనులు వేగవంతం కావాలని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో జరుగు తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీఎం జన్ మన్ కింద ఇచ్చిన లక్ష్యాల దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఆయన కురుపామంలో సదాపురం గ్రామంలో చేపడుతున్న ఆర్.డబ్ల్యూ.ఎస్ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం సరదాపురం, ఏగులవాడ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను, జిపిఎస్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ , గుమ్మలక్ష్మీపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలల్లో అందించే వసతుల్లో లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను పీఓ కోరారు. తదుపరి గ్రామ ప్రజలతో మాట్లాడి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సవర కోటపాడు గ్రామంలో ఉన్న హెచ్ఎంటీసీ ఎస్కే పాడును సందర్శించిన ఆయన పనుల పురోగతిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చాణక్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు లను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో హౌసింగ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర











**చీపురుపల్లి మార్చి 4 మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర కల్పవల్లి చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 27వ జాతర ఉత్సవాలు మంగళవారంతో ముగిసాయి. మూడు రోజులపాటు జరిగిన యాత్రకు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు, అధికారులు వేసిన ముందస్తు అంచనాలు అనుగుణంగా భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన కనకమహాలక్ష్మి అమ్మవారిని విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు దర్శించి, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, పాలకవర్గం, ప్రతినిధులు, ఉత్సవ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయడంతో యాత్ర విజయవంతం అయ్యింది. చీపురుపల్లి పట్టణ ప్రధాన రహదారితోపాటు అమ్మవారి జాతర జరిగిన లావేరు రోడ్డు ప్రాంతంలో విద్యుత్ దీపాలంకరణలు, భారీ విద్యుత్ ఆర్చిలు నిర్మాణం అందరినీ అలరించింది. జాతర ఉత్సవాల నిర్వహణలో భాగంగా మొదటి రోజు అమ్మవారికి సాంప్రదాయ ప్రకారం నేత్రోత్సవం, పాలధార ఉత్సవంతోపాటు అమ్మవారి ఘటాలు ప్రభలతో నృత్య గీతా వాయిద్యాలు,మంగళ దునులతో భారీ ఊరేగింపుగా శోభాయాత్రను నిర్వహించారు. జాతర రెండవ రోజు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. చివరి రోజైనా మంగళవారం భక్తులు అమ్మవారి అక్కాచెల్లెళ్ళు అయిన కోట దుర్గమ్మ, మరిడిమాంబ, అసిరితల్లి, సంతాన లక్ష్మి, శిర్లు ఎల్లమాంబ అమ్మవార్లకు పసుపు కుంకుమలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఘటాల ఊరేగింపు, తప్పేట గుళ్ళు, బ్యాండు, విచిత్ర వేషాలుతో భారీ ఊరేగింపు శోభయాత్ర నిర్వహించారు. మూడు రోజులపాటు భక్తుల కనువిందు కొరకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. అర్ధరాత్రి సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని భారీ బాణాసంచా సామాగ్రిని కాల్చడంతో యాత్ర ముగిసింది.అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్సీ....యాత్ర చివరి రోజున విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజు, దేవస్థానం ఈవో బి శ్రీనివాసరావులు అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

## మహిళా దినోత్సవం పై వ్యాసరచన పోటీలు



**మునగపాక మార్చి 4 మేజర్ న్యూస్**

మండలంలో పాటి పెల్లి కేజీబీవీ స్కూల్, గణపర్తి హై స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో మూడో రోజు కిశోర బాలికలకు యోగ మరియు న్యూట్రిషన్ సంబంధించి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన మహిళలు ఆరోగ్యంగా ఉండడం కాకుండా మహిళల అభ్యున్నతకు చాలా అవసరం, మరియు రక్తహీనతకు గురికాకుండా ఉంటారు, ఐరన్ కలిగిన ఆహార పదార్థాలను,అన్ని రకాల ఆకుకూరలు, కాయకూరలు, తినాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అన్నపూర్ణ, మీరాబాయి, కేజీబీవీ ప్రిన్సిపాల్, అంగన్వాడి టీచర్స్, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు



**మునగపాక మార్చి 4 మేజర్ న్యూస్**

మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో రానున్న వేసవి దృశ్య త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు ఆదేశాలు మేరకు ఉప సర్పంచ్ కాంద్రేగులు జగన్ దగ్గరుండి పైప్ లైన్ లీకేజ్ పనులను రిపేరు చేస్తున్నారు, వేసవిలో మంచినీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలని ఉద్దేశంతో మా పంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందని ఉపసర్పంచ్ కాంద్రేగుల జగన్ అన్నారు

## అంతర పంటల తెగుళ్లకు మందులు నివారణ- ఏవో జోష్ణ కుమారి



**మునగపాక మార్చి 4 మేజర్ న్యూస్**

మండలం లో వాడ్రపల్లి గ్రామంలో వరి పొలాలను సందర్శించి శాస్త్రవేత్తలు అగ్గి తెగులు ఎక్కువగా ఉన్నదని దాని నివారణకు గాను అమిస్టార్ అనే మందును 200 %ఎశ్రీ% ఒక ఎకరానికి చొప్పున పిచికారి చేసి తర్వాత ఒక వారానికి ట్రై సైక్లోజల్ 120 గ్రాములు ఒక ఎకరానికి చొప్పున పిచికారి చేయవలెనని మరియు మిరపలో త్రిప్స్ ఎక్కువగా ఉన్నాయని దీని నివారణకు గాను ఫిప్రోనీల్ అనే మందును ఎకరానికి 400 మిల్లీమీటర్ల చొప్పున పిచికారి చేసుకోవాలని మరియు మునగపాక గ్రామంలో కూడా మొక్కజొన్న మరియు పొద్దుతిరుగుడు, నువ్వులు పంటలను సందర్శించి మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు గాను ఈమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును పిచికారి చేసుకోవాలని మరియు అదేవిధంగా %ు% సిరిసపల్లి గ్రామం సందర్శించి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా సిరిసిపల్లి మరియు సౌత్ 2 టమాట పొలాలను సందర్శించి %ఖఎఖ% కొండెంపూడి లో కూడా టమాటా నారు దొరుకుతుందని మరియు వేరుకుళ్ళు తెగులు రాకుండా ట్రైకోడెర్మా వెరిడి 10 గ్రాముల పౌడర్ ని లీటర్ నేటికీ చొప్పున మొక్కలు మొదల్లో వేసుకోవాలని కాయకుల్లు వంటి పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును పిచికారి చేసుకోవాలని చెప్పడం జరిగింది.కార్యక్రమానికి %=ూ=ూ,ఖఋఝజూఖశ్రీశ్రీఱ% నుండి %ణతీ%.రమణమూర్తి %ూతీ%.సైంటిస్ట్ అగ్రానమీ , %ణతీ%.పద్మావతి మేడమ అనకాపల్లి నుంచి రావడం జరిగింది. అదేవిధంగా కొండెం పూడి రైతు శిక్షణ కేంద్ర%శీ% నుంచి రాజెకుమార్ అదేవిధంగా ఏవో సిహెచ్ జోష్నకుమారి ఏఈఓ శ్రీను, లక్ష్మి,%ఎనాూ% తులసి,%ఋుు% సింధు మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవ%శీ% శ్రీ శ్రీమోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.





**వి మాడుగుల మేజర్ న్యూస్.**

ఉత్తరాంధ్ర ఆరాధ దైవం శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవం మాడుగులలోఘనంగా నిర్వహించారు ఉదయం నుండి భక్తులు పలాభిషేకలతో కుంకుమ పూజలతో భక్తులు ఘనంగా నిర్వహించారు చిటికెల భజనంతో కోలాటాలతో ఘనంగా నిర్వహించారు మధ్యాహ్నం గౌరవ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తనయుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు చేతుల మీదుగా ఎడ్ల పందాలు జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్ వడ్డీ రాజ్ కుమార్ ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం మాజీ ఎంపీపీ పెదబాబు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు వొమ్మలి మాజీ సర్పంచ్ సన్యాసిరావు మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు వివిధ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కొత్తకోట పంచాయతీ కార్యా నిర్వహణ అధికారిపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు

**రావికమతం మార్చి 4 మేజర్ న్యూస్ :**



మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట కార్యనిర్వాహణాధికారి జ్యోతి రెడ్డి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ కొన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవ, ఎం పిటిసి లు పూడి దేవ, పైల చిన్నమ్మలు పలువురు వార్డు సభ్యులు ఆరోపించారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్య లపై ఈవో జ్యోతిరెడ్డి నిర్లక్ష్యంగా వ్యవరిస్తూన్నారన్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. తరచూ విధులకు హాజరు కాలదన్నారు . పంచాయతీ కి ఆదాయం సమకుర్చేందుకు గ్రామంలో ట్రాఫిక్ సమస్య నివారణకు, పాలక వర్గం తీర్మానాన్ని అమలు చేయడం లేదని మండిపడ్డారు.. స్థానికం గా షిరిడి సాయి, వీర బ్రమ్మేంద్ర స్వామి ఆలయాలకు అనుకొని మాంసం, చేపలు విక్రయాల దుకాణాలు తొలగించాలని పలువురు లిఖితపూర్వక ఫిర్యాదులు అందించిన కనీస చర్యలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడవ సచివాలయం గేట్ కు ఎదురు గా గ్రామ కంఠం స్థలాన్ని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి శాశ్వత కట్టడాలు చేయడం పై పాలక వర్గ సభ్యులు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. తాగు నీటి సరఫరా,పారి శుద్య పనులు పర్యవేక్షణ లోపం కారణంగా గ్రామస్తులు ఇక్కట్లకు గురవుతున్నారని ఈవో దృష్టికి తీసుకెళ్లిన తదుపరి చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవో జ్యోతి రెడ్డి వ్యవహార శైలిపై జిల్లా కలెక్టర్ది,పిఓ కి ఫిర్యాదులు అందించ నున్నామని తెలియజేశారు.

## ఉక్కు ఉద్యోగి మహేష్ మృతి తీరని లోటు.

**గాజువాక , మార్చి4, మేజర్ న్యూస్**



విశాఖ ఉక్కు కర్మాగారం ఎం.ఎం.ఎస్.ఎం విభాగం లో జనరల్ ఫోర్మెన్ గా విధులు నిర్వహిస్తూ, అనారోగ్యం తో ఆకస్మికంగా మృతి చెందిన ఆర్. మహేశ్వర్ రావు లేని లోటు పూడ్చలేనిదని స్టీల్ ప్లాంట్ ఎం.ఎం.ఎస్.ఎం విభాగాధిపతి సైబాల్ సేన్ అన్నారు .మంగళవారం విభాగం లోని క్యాసెట్ ప్రిపరేషన్ సెక్షన్ లో మృతుడు మహేశ్వర్ రావు సంతాప సభ జరిగింది. ఈ సభకు సైబా ల్ సేన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహేశ్వర్ రావు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసే వారని , ఆయన లేని లోతు పూడ్చ లేని దని అన్నారు. ఇంకా కార్యక్రమం లో ఆపరేషన్ హెడ్ కృష్ణ ప్రసాద్ , అధికారులు ఎం.డి. భోయర్, సీపీ నాయుడు ,డి. శివ ప్రసాద్, కే.వి.ఎన్ .మూర్తి , ఏ. ఐ.టి యూ సి కార్యదర్శి డి.దేముడు ప్రసంగించారు. ఇంకా కార్యక్రమం లో క్యాసెట్ ప్రిపరేషన్ ఉద్యోగులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరివార్ లోగో ఆవిష్కరణ

**గాజువాక, మార్చి 4, మేజర్ న్యూస్**



గాజువాక బిసి రోడ్డు అభయాంజనేయ , సంతోషి మాత ఆలయం ప్రాంగణంలో నూతన హిందూ ధర్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ లోగోను ప్రారంభించారు. మంగళవారంనాడు జరిగిన లోగో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ,కృష్ణంరాజు ,బాస్కరబట్ల ప్రసాద్ శర్మ ,తిప్పల నితీష్ రెడ్డి పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ జిల్లా దక్షిణ విభాగంలో వున్న అన్ని దేవాలయాల పరిరక్షణ,ఆలయాల అభివృద్ధి,సనాతన హిందూ ధర్మం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ కమిటీ సభ్యులు కృషి చేస్తారని అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులు మోసలకంటి సంతోష్,సెక్రటరీ నక్క అప్పన్న కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ పి. నాగేశ్వరరావు ,జాయింట్ సెక్రెటరీ ,పి. రామచంద్రరావు,ట్రెజరర్ లాభాల దుర్గా ప్రసాద్,లీగల్ అడ్వైజర్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి,చీఫ్ అడ్వైజర్ ఎన్ వై నాయుడు ,అడ్వైజర్ ఆర్ నారాయణ రావుతదితరులకు ఐడి కార్డులను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంపుకు ఆశ కార్యకర్తలు చలో విజయవాడ



రావికమతం మార్చి 4 మేజర్ న్యూస్:

వేతనాలు పెంపు తో పాటు వివిధ డిమాండ్ల సాధనకు ఈ నెల 6న చలో విజయవాడ కార్యక్రమం తల పెట్టామని ఆశ కార్యకర్తల సంఘ అధ్యక్షురాలు సత్యవతి తెలిపారు. బుధవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ వేతనాలు పెంపు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు ఆశా వర్కర్లుగా పదోన్నతి ఇవ్వాలని, ఏఎన్ ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశా కార్యకర్తలను ఏ ఎన్ ఎం లుగా పదోన్నతి కల్పించాలని తదితర డిమాండ్లతో ఈనెల 6న చలో విజయవాడ కార్యక్రమం తలపెట్టామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని స్థానిక పిహెచ్సి వైద్యాధికారి శ్రీనివాస్ కు అందజేశారు.

# గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం.

## -ప్రిన్సిపాల్ టీ. వీ. ఎం. మోహన్....



కొయ్యూరు : మార్చి 4 మేజర్ న్యూస్ :

కొయ్యూరు, ఏపీ ట్రైబల్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టీవీఎం. మోహన్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కే. శివాజీ పత్రికా ప్రకటన విడుదల చేసారు. 2025-26 సంవత్సరాలకు గాను కొయ్యూరు పాఠశాలలో 5 వ తరగతిలో చేరడానికి మరియు 6,7,8,9 తరగతులలో ఖాళీలను భర్తీకి వీలుగా ప్రవేశనికి చేపట్టనున్న పోటీ పరీక్షలకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. తరగతులవారీగా ఖాళీల వివరాలు. 5వ తరగతి -80 సీట్లు, 6వ తరగతి -15,7వ తరగతి -00,8వ తరగతి -03,9వ తరగతి -02 సీట్ల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నమ్మన్నారు. పూర్తి వివరాలకు..//%షతీవఱంప్. ఖజూఎటంం /ఱఅ% వెబ్సైటు లో చూడగలరని అన్నారు. 25-02-2025 తేదీ నుంచి 25-03-2025 తేదీలలో దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలని కోరారు.

## పదవ తరగతి విద్యార్ధులకు స్టేషనరీ వితరణ.



కొయ్యూరు : మార్చి 4 మేజర్ న్యూస్ :

కొయ్యూరు మండలం డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలో మంగళవారం వైయస్ఆర్ టియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెడబరికి సురేష్ కుమార్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే స్టేషనరీ అందజేశారు. విద్యార్థులు అందరూ పదవతరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించి పభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకొని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. జడ్పీటీసీ వారా నూకరాజు మాట్లాడుతూ విద్యార్థులు మనస్సు ప్రశాంతంగా వుంచుకొని ప్రతీ సబ్జెక్ట్ పై ద్రుష్టి కేంద్రీకరించి పరీక్షలు రాసి మంచి మార్కులతో విజయం సాధించాలని అలాగే పాఠశాల కు, తల్లీ, దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్, వార్డెన్ హరిదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి రైతు చేయించుకోవాలి

## -వ్యవసాయ శాఖ అధికారిణి రూప




ట్రాఫిక్ అముదం మార్చి 4 మేజర్ న్యూస్:

పిఎం కిసాన్ యోజన పొందుతున్న రైతులందరూ విధిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని డి. రూప తెలిపారు. మంగళవారం టి అర్జాపురం పంచాయతీ కోట్నాపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేరుశనగ, నువ్వులు,రాగులు పంటల సాగుపై అవగాహన కలిగించారు. ఈ పంటలకు ఆశించే చీడ పీడలు నివారణకు తీసుకోవలసిన చర్యలు పై సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో 11 వేల 982 మంది రైతులు పీఎం కిసాన్ యోజన పథకంలో లబ్ధి పొందుతుండగా వీరిలో ఇంతవరకు 6 వేల 218 మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయించుకున్నారని ఆమె తెలిపారు. మిగిలిన రైతులు విధిగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయించుకోవాలని తెలియజేశారు. అన్ని సచివాలయలో సిబ్బంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తారని ఆమె చెప్పారు.

## ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం- "కొప్పిశెట్టి వెంకటేష్"



నక్కపల్లిమార్చ్ 4 మేజర్ న్యూస్

రైతు మేలే కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి పార్టీ కార్యాలయంలో ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన చేయడంతో ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వైసీపీని తిరస్కరించిన నాయకులు మాత్రం ప్రజలను మధ్య పెట్టే కార్యక్రమాలు చేయడం దారుణమన్నారు. హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో ప్రతి ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడటం జరిగిందని త్వరలో ప్రతి గింజను కూటమి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులకు బడ్జెట్లో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగడంతో వైసీపీకి మనుగడ ఉండదని చూసి ఓర్వలేకే ప్రజలను మభ్యపెడుతూ రెచ్చగొడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజలా లక్ష్మణారావు. వైబోయన రమణ. దార్ల కృష్ణ.. తదితరులు పోల్గున్నారు.

## పరదేశి మంబ అమ్మవారి పండగ పోస్టర్ ఆవిష్కరణ



పరవాడ మార్చ్ 4 మేజర్ న్యూస్

ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు దానం గ్రామంలో పరదేశి మా అమ్మ అమ్మవారి పండగ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కన్నూరు వెంకటరమణాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండగ సందర్భంగా గ్రామంలో మూడు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు , క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పండగ సందర్భంగా మూడు రోజులపాటు గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలు వివరాలుతో కూడిన గోడపత్రికను గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ పైలా జగన్నాధ రావుతో కలిసి సర్పంచ్ కన్నూరు దేవి, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ లు గ్రామ పెద్దలతో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైల రామారావు, మాజీ పాల సొసైటీ అధ్యక్షులు గోరుపుటి కన్నం నాయుడు, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్స్ గోరుపూటి సన్యాసిరావు,రొంగల అప్పారావు, రొంగల సన్యాసిరావు, పైల జానకిరావు,వర్రి వెంకటరమణ అలాగే వర్రి పరదేశినాయుడు (జనసేన), బెల్లాల విస్వేస్వరరావు,గోరుపోటి ముత్యాలనాయుడు,పైల ఈశ్వరావు,పైల వెంకటరావు,పైలాసతిబాబు,చీపురుపల్లి సన్యాసిరావు,పైల ముని,కె రవి తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్ నిఘా.



శ్రీకాకుళం, మార్చి 04, మేజర్ న్యూస్.

శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో గల సిద్ది పేట, పాత్రనివలస సాయి డెంటల్ కాలేజి, గ్రామీణ చివర ప్రాంతాలలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో మంగళవారం డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా అపెట్టడం జరిగింది. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ తడితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టీ పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగింది.

## నేడు మర్రిపాడులో మెగా వైద్యశిబిరం

## -ఎస్ ఐ అమ్మన్న రావు

సీతంపేట, మార్చి 4మేజర్ న్యూస్

మర్రిపాడులో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి శ్రీకాకుళం, పాలకొండ, సీతంపేట ఆసుపత్రులనుండి నిపుణులైన వైద్యులు హాజరు కానున్నారని, స్థానిక ప్రజలంతా హాజరై తమ ఆరోగ్య తనికీలు చేసుకోవాలని ఎస్ ఐ అమ్మన్న రావు పిలుపు నిచ్చారు.

# నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయండి

## -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశం




శ్రీకాకుళం,మార్చి,4, మేజర్ న్యూస్:

నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జాయింట్ కలెక్టరు ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ,జిల్లా అధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులు ముందస్తు అనుమతి లేకుండా సెలవు పై వెళ్ళిన సెక్రటేరియట్ సిబ్బంది సెలవులను సంభందిత జిల్లా అధికారులు రెగ్యులరైజ్ చేయరాదన్నారు. 90 శాతం కన్నా సచివాలయ సిబ్బంది హాజరు తగ్గరాదని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు లక్ష్యాలు సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పి ఎం ఎ వై 2.0 దరఖాస్తు చేసుకున్నవారు 41862 మంది ఉన్నట్లు హౌసింగ్ పతక సంచాలకులు నగేష్ తెలియజేశారు. ప్రభుత్వ ప్రైవేట్ ప్రజల(%ూ%4) భాగస్వామ్యం తో నిర్వహించే కార్యక్రమాలకు సంభందించి సర్వే 8 నుండి 18 లోపు పూర్తి చేయాలని, నిరుపేదలును గుర్తించడానికే ఈ సర్వే ఉపయోగపడుతుందని వివరించారు. ఐవి ఆర్ ఎస్(ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం), క్యు ఆర్ కోడ్ , కాల్స్ వంటి విధానాల ద్వారా సర్వే ల లో సానుకూల ప్రజా దృక్పథం రావాలని, ప్రజా సానుకూల దృక్పథంలో మంచి ఫలితాలు కొరకు ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించాలని, ప్రజలకు అందే సేవలలో లోపాలను గుర్తించి సరైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఎక్కువ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో త్రాగు నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిధులు కొరత లేదని, ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఎవరైనా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ఆర్ఎస్కే వారీగా లిస్ట్ ఇస్తే వారికి ధాన్యం సేకరణకు అనుమతి మంజూరు చేస్తామని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, సిపిఓ లక్ష్మి ప్రసన్న, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, డిఆర్డిఏ పీడి కిరణ్ కుమార్, హౌసింగ్ పీడి నగేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్ తదితరులు హాజరయ్యారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం..

## - జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్.



నరసన్నపేట మార్చి 4 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మండలం గోకయ్యవలస గ్రామంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ పారిశుధ్య నిర్వహణపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణలో లోపాల పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పారిశుధ్యనికి అధిక ప్రాధాన్తిస్తుందని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీల పరిపుష్టికి కృషి చేస్తున్నారని అన్నారు. గోకయ్యవలస గ్రామంలో డ్రైనేజ్ సౌకర్యం లేకపోవడంతో మురికి నీరు రోడ్డు మీద నిలిచి ఇబ్బందులకు గురవుతున్నామని, చిన్నారులు, వృదులు తీవ్రంగా అనారోగ్యానికి గురవుతున్నారని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎంత మంది నాయకులు వచ్చినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసి, పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామని ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పిహెచ్సీ లను తనిఖీ చేసి అశాడే కార్యక్రమంలో సమీక్షించిన లి డిఎమ్%డ%హెచ్ఓ



పాలకొండ, మేజర్ న్యూస్

అన్నవరం, ఎం.సింగుపురం పిహెచ్సీలు,పాలకొండ యుపీహెచ్సీ లను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు మంగవారం తనిఖీ చేసి, ఆశాడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రుల్లో మందులు నిల్వలు,ల్యాబ్,వార్డు,లేబర్ రూమ్, రికార్డులు పరిశీలించారు. వైద్య పరికరాల పనితీరు,రోగులకు వైద్య సేవలు అందుతున్న తీరు పరిశీలించారు. అనంతరం ఆశా డే కార్యక్రమంలో వైద్య సిబ్బందితో సమీక్ష జరిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది,ఆశా కార్యకర్తల పనితీరు పై సమీక్షించి నివేదికల పురోగతిపై పరిశీలించారు. మాతా,శిశు ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం వారోత్సవాలు సందర్భంగా యోగా,ధ్యానం,మహిళా సాధికారత గురించి వివరించారు. బాల్య వివాహాలు,వివాహ వయస్సు పై అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పురోగతి ని పరిశీలించారు. అనంతరం పాలకొండ లో ప్రయివేటు ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా వెన్నెల,డా రవికుమార్,డా తేజ్ రత్న,డిఎస్ఓ శంకర్,డెమోలు సన్యాసిరావు,యోగీశ్వరరెడ్డి,సిసి శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 10న కుమిలి ద్వాదశ దేవాలయంలో
# దేవేరుల కళ్యాణాలు





**పూసపాటిరేగ, మార్చి 4,మేజర్ న్యూస్:**
మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న దేవేరుల కళ్యాణాలు ఈ నెల 10 న జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినం తర్వాత దేవేర్ల వార్షిక కళ్యాణాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగా ఇప్పటికే దేవేరుల కళ్యాణాలకు ముత్తైదువులతో గోధుమరాయ నిర్వహణతో పాటు పెండ్లిరాట కార్యక్రమం కూడా నిర్వహించారు.తాజాగా సోమవారం దేవేర్ల కళ్యాణాలకు ముహూర్తం నిర్ణయించడంతో ద్వాదశ దేవాలయ ప్రాంగణం కొత్త శోభ సంతరించుకుంది. జిల్లాలో ఏ దేవాలయంలో కూడా సమూహంగా ఉన్న దేవతామూర్తులకు కల్యాణోత్సవాలు నిర్వహించే ఆనవాయితీ లేదు. కానీ కుమిలి ద్వాదశ దేవాలయ ప్రాంగణంలో దేవతామూర్తులకు సామూహిక కళ్యాణాలు నిర్వహించడం ఆనవాయితీ గా వస్తుండడం గమనార్హం. ద్వాదశ దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ సూర్యనారాయణ మూర్తి సమేత ఉషా ఛాయాదేవి,, శ్రీ సత్యనారాయణ సమేత రమాదేవి, శ్రీనివాస సమేత అలివేలు పద్మావతి, శ్రీకృష్ణ సమేత రాధా రుక్మిణి, శ్రీరామ సమేత సీతాదేవి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ల ఉత్సవమూర్తులకు 10న రాత్రి సమయంలో ఒకే వేదికపై నిర్వహిస్తారు. ఈ కళ్యాణాలకు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కూడా తరలివచ్చి స్వామివారి కల్యాణాల్లో పాల్గొంటారు. ఈసారి భక్తులు అధికంగా వస్తారన్న ఉద్దేశంతో దేవాదాయ శాఖ అధికార సిబ్బంది వచ్చే భక్తులకు కళ్యాణాలు తిలకించేందుకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అదే విధంగా వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు.

## శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్
# పరిధిలో డ్రోన్ నిఘా

**శ్రీకాకుళం, మార్చి 04, మేజర్ న్యూస్:**
శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో గల సిద్ది పేట, పాత్రనివలస సాయి డెంటల్ కాలేజి, గ్రామీణ చివర ప్రాంతాలలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో మంగళవారం డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా అపెట్టడం జరిగింది. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ తడితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టీ పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగింది.



# ఘనంగా పోలమాంబ అమ్మవారి పండగ

**పరవాడ మార్చి 4 మేజర్ న్యూస్**
మండలంలో గల ఈ.బోనంగి గ్రామ దేవత పోలమాంబ అమ్మవారి పండగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల ప్రసాద్ . తో



పాటు పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న ఈ. బోనంగి సర్పంచ్ మరియు పరవాడ మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, మాజీ వైయస్ సర్పంచ్ మేడిశెట్టి అప్పారావు, వెన్నెల నరసింగరావు, పంచకర్ల మణికంత, బొండా శ్రీనివాసరావు, కోమటి కరుణ్ కుమార్, కోమటి నాగేష్,మేడిశెట్టి బాలాజీ నాయుడు, వర్రి పరదేశి నాయుడు, దోమురోతి నర్సింగరావు, దామురోతి నాగేశ్వరరావు, చందక కృష్ణ, గొల్లవిల్లి గంగరాజు,ఇరోతి రమేష్,సాలాపు అమర్, బుగిడి రామ్ కుమార్, గంట శ్రీను, కోమటి మురళి, కోమటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఎదుగుదలకు
# తల్లులే మూలం

**మహిళా దినోత్సవ వేడుకలలో సిడిపిఓ రాజ్యలక్ష్మి సూచన**




**తె ర్లాం మార్చి 4 ( మేజర్ న్యూస్):**
పుట్టిన పిల్లలు ఎదుగుదలకు ముఖ్యంగా తల్లులే కారణమని బాడంగి ఐసిడిఎస్ సిడిపిఓ రాజ్యలక్ష్మి సూచించారు. మంగళవారం కాలం రాజుపేట అంగన్వాడి కేంద్రంలో మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు తల్లులు కు అనేక రకమైన పోషక పదార్థాలను అందిస్తున్న సంగతి తెలిసింది అన్నారు. తద్వారా గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకొని పిల్లలు ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఆ తల్లుల పైనే ఉందన్నారు. . ఈరోజు మహిళలు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారని అందుకు తల్లులు పిల్లల బాధ్యతలు స్వీకరించి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తయారు చేయాలని ఆమె హితవు పలికారు.. అదేవిధంగా గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ మాస్టారు పలు రకాల సూచనలు మహిళల ప్రగతి పలు అంశాల పైన సూచించారు. కార్యక్రమంలో వారితోపాటు ఉపాధ్యాయులు సూపర్వైజర్ ఉషారాణి అంగన్వాడి కార్యకర్త దమయంతి ఆయా గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి మరియు మధ్యాహ్న భోజనం పథకం
# అమలుపై పరిశీలించిన ఎంపీడీవో




**సారవకోట, మార్చి 4, మేజర్ న్యూస్:**
సారవకోట మండలం చీడిపూడి గ్రామం లో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కార్యకర్తలు పిల్లలు తో ఎంపీడీవో మోహన్ కుమార్ మాట్లాడి అంగన్వాడి కేంద్రాల కు పంపిణీ చేసిన సరుకులు పట్ల అవి సక్రమంగా పిల్లలకు పంపిణీ జరుగుతున్నాయ లేదా మెనూ పట్ల మరియు పథకం అమలుపట్ల అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూపట్ల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పట్ల అందుతున్నాయా లేదా అని విద్యార్థులకుపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భనలో చీడిపూడి సర్పంచ్ వెంకట కృష్ణారావు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగరాయపురంలో వైభవంగా
# శ్రీ వీరాంజనేయ తీర్థం

**లక్కవరపుకోట, మార్చి 4,మేజర్ న్యూస్:**
మండలములోని రంగరాయపురం గ్రామం విశాఖ అరకు ప్రధాన రహదారి పై గల శ్రీ వీరాంజనేయ 25 వార్షికోత్సవ తీర్థం మంగళ వారం ఆలయ ధర్మ కర్త పిల్లా గోవింద రావు కుటుంబసభ్యుల ఆధ్వర్యములో గ్రామస్థులు భాగస్వామ్యముతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్బంగా ఉదయం నుంచే స్వామి వారికి గోవిందరావు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆంజనేయ స్వామి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని పూజలు ఈ సందర్బంగా డాన్స్ బేబీ డాన్స్ అనే సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమం లో కరెడ్ల సీతప్ప పిల్లా నర్సమ్మ దొర పిల్ల సన్యాసి రావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**శృంగవరపు కోట, మార్చి 4, మేజర్ న్యూస్**
డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ నియోజకవర్గ కన్వీనర్ కె. భీముడు డిమాండ్ చేశారు. వాహనమిత్ర 15 వేలు ఇవ్వాలని జి.ఓ.నెం.21 %ఒ% 31 రద్దు చేయాలని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు నిర్వహించాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పాత బస్టాండ్ వద్ద దేవి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై పునరాలోచన చేయాలని. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ %ఒ%మోటారు కార్మికులకు వాహనమిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని, భారీగా జరిమానాలు పెంచే జి.ఓ. నెం.21%ఒ% 31 రద్దు చేస్తామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేస్తామని, డీజిలు పెట్రోలు ధరలు తగ్గిస్తామని, టాటా మ్యాజిక్ వ్యాన్లు, జీపులు, కార్లుకు గ్రీన్ ట్యాక్స్, లేబర్ ట్యాక్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, టోలేట్ ఫీజులు తగ్గిస్తామని హామీ ఇచ్చి, చంద్రబాబు అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటినా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా డ్రైవర్లను నమ్మించి మోసం చేశారని ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర శాసనసభ సమావేశాలలో ఆటో డ్రైవర్స్ %ఒ% మోటారు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని . రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పథకం కింద ఆటోలు, వ్యాన్లు, కార్లు, జీపులు, ప్రవేటు ఫైనాన్స నుండి అప్పులు తీసుకొని మారుమూల గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తూ ప్రభుత్వాలకు కోట్లరూపాయలు పన్నులు చెల్లిస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్న డ్రైవర్లకు కంటి మీద కునుకు లేకుండా చేసే నూతన చట్టాలు, జి.ఓ.లను రద్దు చేసి డ్రైవర్లకు బ్రతుకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో దేవి ఆటో యూనియన్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయి ఆలయం ప్రతిష్ట



**సంతబొమ్మాళి, మార్చి 4,మేజర్ న్యూస్ :**
సంతబొమ్మాళి లో నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయి బాబా ఆలయం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. సాయి పూజ్య గురువులు అమ్ముల సాంబ శివరావు ఆధ్వర్యంలో సాయి గురువులు ఈ కార్యక్రమం ను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం రక్షా బంధనం, అంకురారోపనం, అఖండ దీపారాధన, సర్వతోభద్ర నవగ్రహారాధన, జలాధివాసం, ధాన్యాదివాసం,సాయి కోటి నామాల పుస్తకం నిక్షిప్తం తదితర కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.సాయంత్రం సాయి మందిరం నుంచి పురవీధులలో భక్తులు ఊరేగింపు జరిపి అనంతరం ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అఖండ సాయి నామ సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి సాయి భజన కార్యక్రమం నిర్వహించారు.

# పైడిమాంబ జాతర గోడ పత్రిక ఆవిష్కరణ

**పరవాడ, మార్చి 4 ,మేజర్ న్యూస్:**
మండల కేంద్రం పరవాడలో ఈ నెల 9,10,11 తేదీల్లో జరగబోవు గ్రామ దేవత పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవానికి సంబంధించి ముద్రించిన గోడ పత్రికను మంగళవారం స్థానిక పైడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద స్థానిక నాయకులు ఆవిష్కరించారు.గోడ పత్రిక ఆవిష్కరణలో



స్థానిక సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు,రాష్ట్ర సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు,తెదేపా సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు,ఉప సర్పంచ్ బండారు రామారావు,పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు,ఆర్ ఇసియస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు,తెదేపా జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు,ఊరచెరువు ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షులు సిరిపురపు అయ్యబాబు,భాజపా నాయకులు కూండ్రపు సోమునాయుడు,వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు,పైల సత్యవేణి అప్పలనాయుడు,చుక్క వెంకటలక్ష్మి రాంబాబు,పాల సంఘం మాజీ అధ్యక్షులు కూండ్రపు చినబాబు,చీపురుపల్లి సన్యాసిరావు,పైల పోతినాయుడు,బండారు రాజు,చుక్క గోపి,రెడ్డి వెంకునాయుడు,బొద్దపు అయ్యబాబు,పైల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు ఆపేశారు ఇప్పించండి సారు

**సంతబొమ్మాళి, మర్చి 4,మేజర్ న్యూస్ :**
సంతబొమ్మాళి పంచాయతీ నగిరిపెంట గ్రామానికి చెందిన పదిమంది లబ్ధిదారులు తమ పింఛన్లు ఆపేశారు ఇప్పించండి సారు అంటూ ఎంపీడీవో జయంతి ప్రసాద్ ను మంగళవారం వేడుకున్నారు. అందరికీ ఈనెల 1వ తేదీన పింఛన్లు ఇచ్చి మా 10 మందికి ఎందుకు ఇవ్వలేదో ఇప్పటివరకు అర్థం కాలేదని లబ్ధిదారులు వాపోయారు. గ్రామానికి చెందిన వ్యక్తి మాపై ఫిర్యాదు చేశారని ఒకసారి, నీ పింఛన్లన్నీ హెూల్డ్ లోకి వెళ్లిపోయావని మరోసారి రకరకాలుగా కారణాలు చెప్పి పింఛన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మా పింఛన్లు ఇప్పించవలసిందిగా పింఛన్ దారులు బి .సుజాత, ఆరంగి. ప్రకాష్, ఎస్ .లక్ష్మి , జి. లోకనాథం, అప్పారావు, రాజు తదితరులు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



**మెలియాపుట్టి. మార్చి 4. మేజర్ న్యూస్ :**
మెలియాపుట్టి మండలం పట్టుపురం గ్రామానికి చెందిన పి.మురళీ అనే వ్యక్తి మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మురళి ద్విచక్ర వాహనము పై జాడుపల్లి నుంచి పట్టుపురం వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మురళి ని స్థానికులు 108లో చికిత్స కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం తీసుకెళ్లినట్లు బంధువులు తెలిపారు.

# వాహనం ఢీకొని ఒడిస్సా వాసి మృతి

**మెలియాపుట్టి. మార్చి 4. మేజర్ న్యూస్...**
మెలియాపుట్టి మండల కేంద్రం లో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా బిన్నాల గ్రామానికి చెందిన మదన్ జెన్న(52) అనే వ్యక్తి మంగళవారం వేకువజామున మృతిచెందాడు. మహేంద్ర తనయ నది వైపు నుంచి మెలియాపుట్టి రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అయితే తప్పించుకొని వెళ్లిన బొలెరో పికప్ వాహనాన్ని ఆరు గంటలలో పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్ బొడ్డేపల్లి రోహిత్ కుమార్ ను అరెస్టు చేసినట్లు ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు .





## ఉపాధి కూలీలకు పని దినాలు తగ్గి
# వేతనాలు కోల్పోతున్నారు

**శృంగవరపుకోట, మార్చి 4, మేజర్ న్యూస్**
ఉపాధి హామీ నిధులు అభివృద్ధి పనులకు మళ్లించడంతో ఉపాధి కూలీలకు పని దినాలు తగ్గి వేతనాలు కోల్పోతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పర్యటన సందర్భంగా మండలంలోని గౌరీపురం వద్ద గల చెరువులో ఉపాధి హామీ కార్మికులు పని పనిచేస్తున్న పని ప్రదేశాల వద్దకు వెళ్లి ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధిహామీ చట్టప్రకారం మెటీరియల్ వర్కులకు 10%



మాత్రమే ఖర్చు చేయాలి కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను దారి మళ్లించి సిసి రోడ్లు, తారురోడ్లు డ్రైనేజీకాలువలు, ప్రభుత్వభవనాలు అనేకమైనటువంటి నిర్మాణాలకు ఉపాధి హామీ నిధులను దారిమళ్లిస్తుందని కేంద్రలో బిజెపి రాష్ట్ర లో కూటమి ప్రభుత్వం ఉపాధిహామీ చట్టానికి కేటాయించవలసిన 16వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కోత విధించారని దీని కారణంగా ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు తగ్గి వేతనాలను కోల్పోతున్నారని ఉపాధి హామీ నిధులు దారి మన్నించడం వలన అధికారపక్షం ప్రతిపక్షం కి చెందిన కాంట్రాక్టర్లు మాత్రమే లబ్ధి చేకూరుతుందని కనుక ఇటువంటి పనులు మానుకొని రైతన్నలకు కూలీలకు అండగా ఉన్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ ఎక్కువ కేటాయించి పటిష్టంగా ఎందుకు అమలు చేయాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఏడాదిలో 200 రోజులు పని దినాలు కల్పించాలని బకాయి ఉన్న ఆరువారాల బిల్లులు వెంటనే విడుదల చేయాలను నేడు మార్కెట్లో రోజు రోజుకి నిత్యవసర వస్తువుల ధరలకు అనుకూలంగా కూలిలకు రోజు కూలి 600 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ రద్దు చేయాలని, రెండు పూటల పని ఆపి ఒక పూటే నిర్వహించాలని, పని ప్రదేశాల్లో టెంటు మెడికల్ కిట్లు ఒక ఏఎన్ఎం ని ఏర్ప.

# నీటి ఎద్దడి పై ముందస్తు చర్యలు ఎంపీడీవో



**సారవకోట, మార్చి 4, మేజర్ న్యూస్:**
సారవకోట మండలంలో వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా ముందస్తు జాగ్రత్తలు పై ఎంపీడీవో కిన్నెరవాడ చీడిపూడి బుడితి తదితర గ్రామాలలో వాటర్ ట్యాంక్స్ హ్యాండ్ పైపులు వీధి కొళాయిలు సరఫరాపై పర్యవేక్షించి తగు చర్యలు చేపడుతున్నారు .ఈ పర్యవేక్షణలో స్థానిక సర్పంచ్ లు మరియు పంచాయతీ కార్యదర్శి లు.

## సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పనులను తనిఖీ చేసిన
# ఎంపీడీవో మోహన్ కుమార్

**సారవకోట, మార్చి 4, మేజర్ న్యూస్:**
సారవకోట మండలం బుడితి గ్రామం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారి సీసీ రోడ్డు చేపడుతున్న పనులను మంగళవారం ఎంపీడీవో పి వి వి ఎం మోహన్ కుమార్ పర్యవేక్షించారు ఈ పర్యవేక్షణలో బుడితి పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ఆచార్య రాజశేఖర్‌ను అభినందించిన పూర్వ ఉపకులపతులు





విశాఖపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆచార్య జి.పి రాజశేఖర్‌ని ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్‌లు ఆచార్య బీలా సత్యనారాయణ, ఆచార్య జి.ఎస్.ఎన్ రాజులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నిలుస్తోందని దీనికి వీసీగా నియామకం కావడం ఎంతో అభినందనీయమని ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు అన్నారు. ప్రభుత్వ సహకారంతో దీన్ని మరింతగా అభివృద్ధి చేయాలని ఆచార్య బీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను కలుపుకుంటూ త్వరలో శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణలో పూర్వ ఉపకులపతుల సూచనలు, మార్గదర్శకం అవసరమని ఆచార్య రాజశేఖర్ అన్నారు.

## ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తాం

### వర్సిటీ ప్రతిష్టను పరిరక్షించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంది

### : ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్






విశాఖపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్

ఆంధ్ర విశ్వవిద్యాలయం బోధ నేతర సిబ్బందికి విభిన్న విభాగాలు, అంశాలపై విస్తృత అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తానని వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. మంగళవారం ఉదయం అకడమిక్ సెనేట్ మందిరంలో వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు, సూపరిండెంట్ లు తదితర విభాగ అధిపతులతో ఆయన సమావేశం అయ్యారు. పరిపాలన విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి విదులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్టను పరిరక్షిస్తూ, మరింత పెంపొందించే దిశగా ప్రతి ఉద్యోగి పని చేయాలని సూచించారు. అత్యుత్తమమైన విదానాలను విశ్వవిద్యాలయంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. వీటిని ఇతరులు అనుసరించే విధంగా ఇక్కడ ఉద్యోగుల పనితీరు ఉండాలని సూచించారు. త్వరలో శతాబ్ది ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో మరింత వేగంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఉద్యోగి, తమ వంతు సహకారం కృషి అందిస్తేనే ఈ ఉత్సవాలు విజయవంతం అవుతాయని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి దీనిలో భాగం కావాలని చెప్పారు. త్వరలో విభాగాల వారీగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం, సమీక్ష నిర్వహిస్తామని చెప్పాడు. ఈ కార్యక్రమంలో ఏయు రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్లో గోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



రామభద్రపురం, మార్చి 4, మేజర్‌న్యూస్

జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరిం చుకుని మండల కేంద్రంలో గోబుల్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల సోమవారం సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందరూ కలిసి సుమరు 200ప్రాజెక్టు తయారు చేసి ప్రదర్శించారు తల్లిదండ్రులు విద్యార్థులు సందర్శనార్థం ఉంచడం జరిగింది ఈ సందర్భంగా ఆ పాఠశాల చైర్మన్ పోల వెంకటరమణ మాట్లాడుతూ సైన్స్ అనేది రోజువారి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు సద్ సివి రామన్ చేసిన అసాధ్యమైన సేవలను గుర్తింపు గా జాతీయ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు పాఠశాల కరెస్పాండెంట్ పోల చంద్రమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్య ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పోలమాంబ అమ్మవారి పండగ

పరవాడ, మార్చి 4, మేజర్ న్యూస్

మండలంలో గల ఈ.బోనంగి గ్రామ దేవత పోలమాంబ అమ్మవారి పండగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల ప్రసాద్ తో పాటు పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న ఈ. బోనంగి సర్పంచ్ మరియు పరవాడ మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, మాజీ వైయస్ సర్పంచ్ మేడిశెట్టి అప్పారావు, వెన్నెల నరసింగరావు, పంచకర్ల మణికంఠ, బొండా శ్రీనివాసరావు, కోమటి కరుణ్ కుమార్, కోమటి నాగేష్,మేడిశెట్టి బాలాజీ నాయుడు, వర్రి పరదేశి నాయుడు, దోమురోతి నర్సింగరావు, దామురోతి నాగేశ్వరరావు, చందక కృష్ణ, గొల్లవిల్లి గంగరాజు,ఇరోతి రమేష్,సాలాపు అమర్, బుగిడి రామ్ కుమార్, గంట శ్రీను, కోమటి మురళి, కోమటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం ఎమ్మెల్సీ గాదెతోనే సాధ్యం

### ఏపీటీఎఫ్ అధ్యక్షులు బొప్పే రవికుమార్



రామభద్రపురం, మార్చి 4, మేజర్‌న్యూస్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం ఎమ్మెల్సి గాదె శ్రీనివాసులునాయుడు తోనే సాధ్యమని ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బొప్పే రవికుమార్ అన్నారు. మండల కేంద్రం లోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయులు ఆయనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా గెలిపించడం ముదావహమని అన్నారు. గతంలో కూడా గాదె శ్రీనివాసులునాయుడు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరంలో కీలక భూమిక వహించారని తెలిపారు. ఇప్పటికే ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఉపాధ్యాయులకు, ప్రభత్వానికి వారదిగా గాదె శ్రీనివాసులునాయుడు పనిచేస్తారని అన్నారు. అనంతరం గాదె విజయంపై ఉపాధ్యాయ సంఘ నాయకులు మిఠాయిలు పంచుకొని హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు డోకల రఘురాంనాయుడు, కాగాన సత్యారావు, కర్రి శ్రీనివాసరావు, గంగాధర్, సువ్వాడ వెంకటప్పారావు, పూసర్ల విశ్వేశ్వరరావు, వసంతుల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వివాహ ఆహ్వాన పత్రికతో ఆహ్వానం

### సీఎంకు పెళ్లి పత్రిక అందించిన మొదలవలస రమేష్

ఆమదాలవలస, మార్చి 4, మేజర్‌న్యూస్



ఆమదాలవలస పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మొదలవలస రమేష్ తన కుమారుడు వివాహానికి హాజరు కావాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ముఖ్యమంత్రిని అమరావతిలో గల చంద్రబాబు నివాసంలో ఎమ్మెల్యే కూన రవి కుమార్‌తో కలిసి పెళ్లి పత్రిక అందజేశారు. మొదలవలస రమేష్ కుమారుడు చంద్రహర్షకు వివాహం ఈ నెల 12న శ్రీకాకుళం ఆనందమయి కన్వెన్షన్ హాల్లో జరగనుంది. తన కుమారుని వివాహానికి హాజరుకావాలని కోరుతూ, నూతన వధూవరులను ఆశీర్వదించాలని తెలిపారు.

## పరదేశి మంబ అమ్మవారి పండగ పోస్టర్ ఆవిష్కరణ



పరవాడ మార్చ్ 4 మేజర్ న్యూస్

ఈనెల 9వ తేదీ నుం 11వ తేదీ వరకు దానం గ్రామంలో పరదేశి మా అమ్మ అమ్మవారి పండగ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కన్నూరు వెంకటరమణాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండగ సందర్భంగా గ్రామంలో మూడు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పండగ సందర్భంగా మూడు రోజులపాటు గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలు వివరాలుతో కూడిన గోడపత్రికను గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ పైలా జగన్నాధరావుతో కలిసి సర్పంచ్ కన్నూరు దేవి, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ లు గ్రామ పెద్దలతో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైల రామారావు, మాజీ పాల సొసైటీ అధ్యక్షులు గోరుపుటి కన్నం నాయుడు, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్స్ గోరుపూటి సన్యాసిరావు,రొంగల అప్పారావు, రొంగల సన్యాసిరావు, పైల జానకిరావు, వర్రి వెంకటరమణ అలాగే వర్రి పరదేశినాయుడు (జనసేన), బెల్లాల విస్వేస్వరరావు, గోరుపోటి ముత్యాలనాయుడు,పైల ఈశ్వరావు,పైల వెంకటరావు, పైలాసతిబాబు, చీపురుపల్లి సన్యాసిరావు, పైల ముని, కె రవి తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని

## ఘనంగా నిర్వహించాలి




### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 04, మేజర్ న్యూస్

మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురజాడ కళాక్షేత్రం వేదికగా జరుగునన్నారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల తరఫున చేపట్టాల్సిన ఏర్పాట్లపై మార్గదర్శనం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నిబంధనలకు అనుగుణంగా మహిళా దినోత్సవం నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. క్రీడా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ శాఖల మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. మహిళా సంఘాలు, ఎన్జీవోలకు ప్రాధాన్యత కల్పించి వారిని కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. బ్యాంకర్లు పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ రుణాల మంజూరుపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పోలీస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, విద్యాశాఖ తదితర శాఖలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పోలీస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, విద్యాశాఖ , క్రీడలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయనగరానికి ఏమైంది!

## యధేచ్ఛగా జీవాల సంచారం -పట్టించుకోని కార్పొరేషన్

విజయనగరం బ్యూరో , మార్చి4 , మేజర్ న్యూస్ :

ఓ వైపు పందులు.... మరోవైపు పశువులు.... ఈ నగరానికి ఏమైంది!? విజయనగరంలో ఏ ప్రధాన రహదారి చేసి చూసిన ఏ వీధిలోకి వెళ్లిన పందులు పశువులే దర్శనమిస్తున్నాయి. నడిరోడ్డు పైన అంతా మా ఇష్టం అన్నట్లుగా పశువుల సంచారం జరుగుతోంది. వీధుల్లో నివాస గృహాల మధ్యనే పందుల సంచారం ఇదేచ్ఛగా జరుగుతోంది. వీటి స్పీడు చూస్తుంటే బహుశా నగరపాలక సంస్థకు పన్ను చెల్లించినట్లుగానే దర్జాగా యమదొర్జాగా పందులు పశువులు తిరిగేస్తున్నాయి. పందుల పెంపకం దారులు పశువుల పెంపకం దారులు నగరం పైకి పందులను పశువులను వదిలేసి ఎంచక్కా వారి పనులు వారు చూసుకుంటున్నారు. పశువుల సంచారంతో ట్రాఫిక్ స్తంభన ఏర్పడడంతోపాటు వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పందుల సంచారంతో చిన్న పిల్లలను ఇంటి బయట వదిలేందుకు కూడా తల్లులు భయపడుతున్నారు. పరిసరాలు అపరిశుభమై వ్యాధులకు ఆలవాలంగా నిలిచాయి. ఇంత యదేచ్ఛగా పందులు పశువులు నగరంలో తిరగాడుతుంటే నగరపాలక సంస్థ అధికారులు అసలు ఉన్నారా లేరా అన్న అనుమానం నగర ప్రజలకి కలగడం సహజమే కదా! లేదంటే పందుల కి పశువులకి నగరాన్ని నగరపాలక సంస్థ అధికారులు రాసిచ్చేసారా అనిపించడంలో విడ్డూరమేమి లేదు కదా! అయ్యా కమిషనర్ గారు కాస్తంత పట్టించుకోండి. అక్కడికి ఇక్కడికి వెళ్లి ఏదో హడావిడి చేయడం కాదు ఇదిగో ఈ పందుల పశువుల సంచారం గురించి కాస్తంత దృష్టి సారించండి. వెతులను తొలగించండి అని ప్రజలు వేడుకుంటున్నారు



